1/70 చట్టాన్ని అమలుచేసి ఆదివాసులకు న్యాయం చేయాలి

జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు బత్తుల సిద్ధార్థ మార్క్

విశాలాంధ్ర-జీకే వీధి : గిరిజన ఆదివాసి ప్రాంతంలో ఆదివాసీల కొరకు కొన్ని చట్టాలను హక్కులను రాజ్యాంగంలోనే రూపకల్పన చేశారనీ, ఈచట్టాలను మార్చటానికి ప్రయత్నం చెయ్యటం సరికాదనీ జీకే వీధి జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు బత్తుల సిద్ధార్థ మార్క్ అన్నారు. ఆదివాసీ తెగలు వెనుకబడి ఉన్నారు వారి ఆర్థిక పరిస్థితులు గమనించి తప్పకుండా వాళ్లకు ఉన్నటువంటి చట్టాలను పటిష్ఠంగా అమలుచెయ్యాలని ప్రభుత్వాలు చూడాలి తప్ప ఉన్నటువంటి చట్టాలను తీసెయ్యటానికి ప్రయత్నం చెయ్యటం సరికాదున్నారు. ఇలాంటి ప్రయత్నాలు చెయ్యటంవల్ల గిరిజను ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం పోయి వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రజాప్రతినిధులు ప్రకటనలు చేసేముందు ఆలోచన చెయ్యాలని 1/70 చట్టని ఆదివాసీ గిరిజన ప్రాంతములో పక్కగా అమలు చేసి ఆదివాసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.

స్పీకర్ అయ్యన్నపాత్రుడి వ్యాఖ్యలను ఆదివాసీ గిరిజన మహిళా సంఘం ఖండన

విశాలాంధ్ర-హుకుంపేట : రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 1/70 చట్టం సవరించాలని అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ దానికి నిరసనగా బుధవారం ఆదివాసీ గిరిజన మహిళ సంఘం జిల్లా కమిటి డిమాండ్ చేశారు. ఈసందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బీ ప్రభావతి మాట్లాడుతూ టూరిజం అభివృద్ధికి 1/70 చట్టం అడ్డుగా ఉందని చట్టం సవరించాలని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తు1/70 చట్టం పై తెలుగు దేశంపార్టీ వైకిరి ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసీ గిరిజన మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. హైమవతి అన్నారు. 1/70 చట్టానికి వ్యతిరేకమైన టూరిజం ప్రమోట్ చేస్తున్నా అరకు చలి ఉత్సావాలను ఆదివాసీ సమాజం వ్యతిరేకించాలని పిలుపిచ్చారు. పెట్టుబడి పేరుతో చట్టం సవరణ అంటూ గిరిజన ప్రజలకు మోసం చేయడం అన్యాయమన్నారు. గిరిజనుల పట్ల తెలుగుదేశం ప్రభుత్వం వైఖరి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికా రంలోకి వస్తే 1/70 పటిష్టంగా అమలు చేస్తాం గిరిజనులకు 100% ఉద్యోగాలు కల్పిస్తామంటూ నీతులు చెప్పి గిరిజనులకు మనుగ డకే ముప్పు వాటిలో విధంగా తెలుగుదేశం ప్రభుత్వం అనుసరించడం సరికాదన్నారు. చట్టం జోలికొస్తే ఊరుకునేదిలేదని ఆమె హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు వీ.వీ జయ మహిళ సంఘం జిల్లా నాయకులు ఆదివాసీ గిరిజన మహిళ సంఘం నాయకు రాలు కె.సశికల తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తవ్వకాలపై నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు : తహసిల్దార్

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలో గోస్తాని నది తీరంలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని తెలుసుకున్న రెవెన్యూ, పోలీస్ కలసి సంయుక్తంగా దాడులు నిర్వహించి ఇసుకసురలకు తహసిల్దార్ హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించి అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరిపితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటీవలే కాశీపట్నం పరిసర ప్రాంతంలో ఇసుక తవ్వకాలు జరిపి భూస్వామి అమ్మకాలు జరుపుతున్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. అయితే వాటిని పరిగణలోకి తీసుకుని అనంతగిరి తాసిల్దార్ మాణిక్యం మరియు, ఎస్సై శ్రీనివాసరావు మరియు సిబ్బంది కలసీ ఇటీవల వెంకయ్యపాలెం ప్రాంతంలో దాడులు నిర్వహించారు. వాగు పక్కన పెద్ద పెద్ద గోతులు తవ్వి ఇసుక రవాణా జరిపినట్లు ఆధారాలు కనిపించాయి. ఈ ప్రాంతంలో ఉన్న భూస్వామి కొంత భూమిని కొనుగోలు చేసి ఇక్కడున్న ఇసుక ను యంత్రాల ద్వారా తవ్వకాలు జరిపి ఇసుక అమ్మకాలు జరుపుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయం దాడులు నిర్వహించిన తాసిల్దార్ భూస్వామి ని కార్యాలయం కి పిలిచి అన్ని రికార్డులు పరిశీలించి ఇసుక తవ్వకాలు జరపరాధనీ హెచ్చరించారు. వాస్తవ పరిస్థితులు బట్టి ఈ ప్రాంతంలో ట్రాక్టర్లు ద్వారా ఇసుక తవ్వకాలు జరిపి లారీలకు అమ్మకాలు జరుపుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా ఇటీవల ఈ ప్రాంతంలో ముమ్మరంగా రైల్వే పనులు జరగడంతో ఇసుక రవాణా మూడు గోతులు ఆరు లారీలు గా తయారైనట్లు కనిపిస్తుంది. ఇదేవిధంగా రైల్వే పనులకు ఇసుక తరలింపు జరిగితే మండలంలో జరిగే అభివృద్ధి పనులకు గాని, హౌసింగ్ లకు గాని భవిష్యత్తులో ఇసుక కొరత ఏర్పడుతుందని మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఎటువంటి ఇసుక రీచ్ లేకపోవడం వల్ల భవిష్యత్తు ఇసుక కొరత ఏర్పడుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జరిగిన దాడులు మాదిరిగానే ఇసుక తవ్వకాలను, అమ్మకాలను రెవెన్యూ, పోలీస్ అధికారులు కట్టడి చేయాలని మండల వాసులు కోరుతున్నారు. ఈ అక్రమ ఇసుక తవ్వకం విషయంపై అనంతగిరి తాసిల్దార్ మాణిక్యం వివరణ కోరగా గోస్తనీ నదీ పరివాహక ప్రాంతంలో ఇసుకతవకాలు కు అనుమతులు లేవని అందువల్ల ఇక్కడ తవ్వకాలు జరిపిన అమ్మకాల జరిపిన తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా మండలంలో అభివృద్ధి పనులకు, హౌసింగ్ ఇల్లు నిర్మాణానికి ఇసుక కావలసిన వారు కార్యాలయంలో సంప్రదిస్తే తగు అనుమతులు ఇస్తామని అనుమతి లేకుండా రవాణా చేస్తే చర్యలు తప్పవని అని హెచ్చరించారు. ముఖ్యంగా గోస్తానీ నది పరివాహక ప్రాంతం లో ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని కావున ప్రతి ఒక్కరు గమనించుకొవాలని అతిక్రమించి తవ్వకాలు జరిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం ఫ్రీ ఇసుక అంటూ ఇచ్చిందనీ కాకపోతే వాటికి కొన్ని నిబంధనలు ఉన్నాయని స్పష్టం చేశారు.

గిరిజన హక్కులు చట్టాలు ఉల్లంఘిస్తే ఖబడ్దార్!

- అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలపై పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు ధ్వజం
- అయ్యన్నపై రాష్ట్రపతి గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం

విశాలాంధ్ర-పాడేరు : గిరిజన హక్కులు చట్టాలు ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకునే పరిస్థితిలేదని పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. గిరిజన ప్రజలు హక్కులను ఉల్లంఘించి మాట్లాడిన అయ్యన్న పాత్రుడు అనుచిత వ్యాఖ్యలపై ఎమ్మెల్యేక్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలకు ఉన్నటువంటి జీవనాడి లాంటి జీవో 1/70 ఇది రాజ్యాంగం కల్పించిన చట్టం అలాంటి గిరిజన ప్రజలకు ఉన్నట్టువంటి జీవోనీ విశాఖపట్నంలో నిర్వహించిన సదస్సులో అరకుచలి ఉత్సవాలు పేరుతో శాసనసభ స్పీకర్‌గా ఉన్న అయ్యన్న పాత్రుడు 1/70చట్టం సడలించాలని మాట్లాడడం సరి కాదని, గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలి అంటే 1/70 సడలిలిస్తేనే చెందుతుందా..? ప్రభుత్వం పెట్టుబడులతో అభివృద్ధి చెయ్యండి..మైదాన ప్రాంతంలో మైనింగ్ చేస్తున్న అయ్యన్న పాత్రుడు ఇప్పుడు గిరిజన ప్రాంతంలో కన్ను పడిందా మా గిరిజన ప్రజల చట్టాలు హక్కులు జోలికి వస్తె నాకున్న ఎమ్మెల్యే పదవికి పక్కన పెట్టి ఎంతటి ఉద్యమానికి కైన సిద్ధమేనని హెచ్చరించారు. అయ్యన్నపాత్రుడు 1/70 సదలిస్తనంటే గిరిజన ప్రాంతంలో ఉన్న కూటమి నాయకులు ఏమాత్రం నోరు మేధపట్లేదు ఇదేనా మన గిరిజన ప్రాంత ప్రజలపై మీకున్న గౌరవం రాష్ట్ర ప్రజలు అధికారం ఇచ్చింది అభివృద్ధి సంక్షేమం చెయ్ మని మీ సొంత సోలాబాల కోసం కాదని మండిపడ్డారు. చేతనైతే మీరు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టండి అంతే కానీ గిరిజన ప్రాంతంలో ఉన్న చట్టాలపై భంగం కలిగించే విధంగా గురి పెడితే మాత్రం ఊరుకునిదే లేదని అయ్యన్న పాత్రుడుపై ధ్వజమెత్తారు. పాడేరు నియోజకవర్గంలో ఉన్న కూటమి పార్టీ నాయకులు బినామీలను పక్కనపెట్టి తిరుగుతున్నారని, కూటమి పార్టీ నాయకులు గిరిజనేతరులు పక్షాన లేదా గిరిజనుల పక్షాన గిరిజన హక్కులు చట్టాలు కాపాడే దిశగా ఉంటారో వారే తేల్చుకోవాలని, గిరిజన హక్కులు చట్టాలు సడలింపులు చేస్తామంటే చూస్తూ ఎవరు ఊరుకోరన్నారు. మాగిరిజనులకు ఎటువంటి అన్యాయం జరిగినవారికి నేను ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు తీమోతి, సర్పంచ్ గబ్బాడి చిట్టిబాబు, మాజీ సర్పంచ్ శరభ సూర్యనారాయణ, సీనియర్ నాయకులు పి.రాజేష్, భూర మహేష్, కూడ సుబ్రమణ్యం, మహిళా అధ్యక్షురాలు ఊర్వశీ రాణి, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనేతరు అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేసిన రెవెన్యూశాఖ అధికారులు

"విశాలాంధ్ర వార్తకు స్పందన"

విశాలాంధ్ర-డుంబ్రిగూడ: మండలంలోని అరకు సంత బయలు నేరేడువలస గ్రామంలో 1/70 చట్టానికి వ్యతిరేకంగా ఓ గిరిజ నేతరుడు అక్రమ కట్టడాన్ని స్థానిక రెవెన్యూ శాఖ అధికారులు అక్రమ నిర్మాణాన్ని బుధవారం నిలుపుదల చేశారు. "అరకు సంత బయలులో బినామీ అక్రమ నిర్మాణాలు.. చోద్యం చూస్తున్న రెవెన్యూ శాఖ అధికారులు"అనే శీర్షిక విశాలాంధ్ర దినపత్రికలో ప్రచురితమైంది. స్పందించిన రెవెన్యూ శాఖ అధికారులు అక్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ) బి.పి.ఎం. రాజు మాట్లాడుతూ గిరిజనేతరులు 1/70 చట్టానికి విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న విషయాన్ని స్థానికులు తమ దృష్టికి తీసుకువస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు ముడుపులకు తలొగ్గి చర్యలు తీసుకోవటం లేదని పలు ఆరోపణలు రావడం సరికాదన్నారు. గిరిజన చట్టాలను ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలకు పాల్పడితే ఎంతటివారైనా సహించేది లేదని చట్టరీత్యా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. చర్యలు తీసుకునే అధికారులతో పాటు స్థానికుల సహకారం కూడా ఉన్నప్పుడే గిరిజన చట్టాలు, హక్కులను కాపాడుకోగలమని ఆయన తెలిపారు. అలాగే స్థానిక గిరిజనులు శాశ్వత గృహాలు, దుకాణాలు నిర్మించు కోవాలంటే పంచాయతీ అప్రూవల్‌తో కూడిన అనుమతితో నిర్మాణాలు చేసుకోవాలని ఆర్ఐ సూచించారు. తన వెంట అరకు పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, సర్వేయర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో పళ్ళు, రొట్టెలు పంపిణీ

విశాలాంధ్ర-జీకే వీధి : బిఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ తల్లి అంజన దేవి జన్మదిన సందర్భంగా, ఈరోజు జీకే వీధి మండలం జనసేన పార్టీ అరకు పాడేరు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లే వీర వెంకట్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొని .ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆర్వి నగర్ ప్రాథమిక ఆస్పత్రిలో ఉన్నటువంటి రోగులకు పరామర్శించి బ్రెడ్, పండ్లు అందించటం జరిగింది. ఈకార్యక్రమంలో. సోషల్ మీడియా ఐటి ఇన్చార్జ్ కొయ్యం ఇమ్మానుయేల్(సిద్దు) బూత్ కన్వీనర్ గదుతూరి, పరమేశ్వరరావు గుండ్ల, రఘువంశీ. యువ నాయకులు, సుర కత్తి నాగేశ్వరరావు. సీనియర్ నాయకులు పాంగి, చంటిబాబు యూత్ అధ్యక్షులు.కొర్ర కృష్ణ (చింతపల్లి యూత్ అధ్యక్షులు) గెమ్మెలి యేసుబాబు. నాయుడు మరియు తదితరులు పాల్గొన్నారు.

వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గంగవరం : గంగవరం మండలం మోహనాపురంలో వనవాసి కళ్యాణ ఆశ్రమం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు వనవాసి కళ్యాణ్ ఆశ్రమం జిల్లా అధ్యక్షులు బొగ్గుల కాటంరెడ్డి తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భావన ప్రారంభించారు. వైద్య శిబిరంలో డాక్టర్ శ్రీనివాస్ వనవాసి కళ్యాణాశ్రమం మెడికల్ సిబ్బంది సేవలు అందించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 116 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించడం జరిగిందన్నారు. వైద్య శిబిరంలో ఎంపీటీసీ ఎం వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ బొగ్గుల అబ్బాయి రెడ్డి, హెల్త్ కమిటీ పి రాంబాబు కన్నయ్య గంగవరం పీహెచ్సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బత్తిలి-వడ్డంగి ఎత్తిపోతల పథకాలకు పూర్తి చేసేందుకు నిధులివ్వాలి

బత్తిలిలో రైతు సదస్సులో ఏపీ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-పాలకొండ : పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గ పరిధి భామిని మండలంలో గల గిరిజన, రైతాంగానకు ఎంతో ఉపయోగకరమైన బత్తిలి, వడ్డంగి ఎత్తిపోతల పథకాలు ద్వారా సుమారు 6000 ఎకరాల్లో సాగునీరు ఇవ్వటానికి ఉపయోగపడే ప్రతిపాదితపై ఎత్తిపోతల పథకాలు గత పది ఏళ్ళుగా పనులు జరగకపోవడంతో అంచనా వ్యయం విపరీతంగా పెరిగిపోతుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో భామినిలో రైతుల సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం వర్షాధార,వ్యవసాయ ఆధారిత భూము లకు సాగునీరు కల్పించడమే మా ప్రథమ లక్ష్యం అని చెప్తుందని రాష్ట్ర రాజధాని అమరావతి, పోలవరం మాత్రమే కాకుండా రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలలో ఒకటైన పార్వతీపురం మన్యం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసి వలసలను అరికట్టాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. భోగాపురం అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన బత్తిలి వడ్డంగి ఎత్తిపోతల పథకాలు చేయాలని కోరుతూ జరిగిన సదస్సులో జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ త్రిమూర్తులు, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడులు పాల్గొని మాట్లాడారు. భామిని మండలంలో వంశధార వరద కాలువ వల్ల భూములు కోల్పోయి మిగిలిన సారవంతమైన వర్షాధారిత సాగు భూములకు సాగునీరు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని రైతుల హక్కులను అడుక్కుంటే రావని రాజకీయాలకు అతీతంగా పోరాడి సాధించుకోవాల్సిందే నని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శ ప్రసాద్ పిలుపునిచ్చారు. జిల్లాలో అపారమైనజల వనరులు గల నాగావళి, వంశధార, వేగవతి,చంపావతి, ఒట్టిగెడ్డ, పెద్దగెడ్డ, జంపరకోట,భామిని మండలంలో ఉన్న కొండలోవ గెడ్డ వంటి జల వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ వాటిపైన ఉన్న కట్టదాలుకు కావలసిన నిధులు ఇవ్వక నేటికీ దశాబ్దాలు దాటుతున్న ఆ ప్రాజెక్టులు పూర్తి కాక పెండింగ్లోనే ఉండడం పాలకుల చిత్తశుద్ధికి నిదర్శనం అని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఎత్తిపోతల పథకం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు త్రిమూర్తులు మాట్లాడుతూ బత్తిలి వడ్డంగి ఎత్తిపోతల పథకానికి వంశధార నది నుండి సాగునీరు కల్పించుటకు గౌరవ ప్రజా ప్రతినిధులు ద్వారా ప్రభుత్వ దృష్టికి తెచ్చి నిధులు మంజూరు చేస్తే అనుకున్న సమయాని కన్నా ముందుగా ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి రైతుల కలలు నెరవేర్చడానికి తమ సిబ్బందితో క్షేత్ర స్థాయిలో కష్టపడి పనిచేస్తామని తెలిపారు. పై రెండు ఎత్తిపోతల పథకాల ద్వారా సుమారు 6000 ఎకరాలకు సాగునీరు కల్పించి గణనీయమైన పంట దిగుబడులు రాబట్టుకు మా వంతు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సదస్సులో సంఘం మండలసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గురుబిల్లి వెంకట లక్ష్మీపతి నాయుడు, కోట బాబురావు నాయుడు, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ నిబ్రహం, నాగవంశం గణేష్, శేషగిరిరావు, ప్రభాకర్‌రావు కిమిడి రామ్మూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే విజయ్‌చంద్ర స్వదేశానికి రాక

విశాలాంధ్ర-సీతానగరం/పార్వతీపురం : పార్వతీపురంఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ టీంతో దావోస్ పర్యటనకు వెళ్ళిన సంగతి తెలిసిందే. అక్కడ నుండి ఆయన స్వచ్ఛంద సంస్థల ఆహ్వానం మేరకు జర్మనీ తదితర దేశాలకు వెళ్లారు. విదేశీయాత్రను పూర్తి చేసుకుని స్వదేశానికి చేరుకున్న విజయ్ చంద్ర నేడుబుధవారం ఉదయం పార్వతీపురం నియోజకవర్గం రానున్నారు. ఉమ్మడి జిల్లాల చరిత్రలో ఒకఎమ్మెల్యే మొదటిసారిగా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన దావోస్ పర్యటనకు ముఖ్యమంత్రి టీంతో వెళ్లడం విజయ్‌చంద్రకు నియోజకవర్గం చరిత్రలో శాశ్వతంగా పేరు నిలిచిపోతుంది. ముఖ్యమంత్రి టీంతో ఆయన కలిసి వెళ్లడం వలన నియోజకవర్గ అభివృద్ధి కూడా జరుగుతుందని నియోజకవర్గం శ్రేణులు తెలుపుతున్నారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర విదేశీ పర్యటన ముగించుకుని వస్తున్న సందర్భంగా నియోజకవర్గంలోని సీతానగరం మండలంలో ఆయనకు ఘనస్వాగతం పలికేందుకు టిడిపి కేడర్ అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి బిజెపి జనసేన నాయకులు హాజరుకావాలని వారు కోరారు. ఇది ఎలా ఉండగా ఆయనకు ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాట్లుచేయడంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నిమగ్నమయ్యారు. పెద్దఎత్తున ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేశారు.

పాసైన అభ్యర్థులు సర్టిఫికెట్లు తీసుకోవాలి

విశాలాంధ్ర - బెలగాం : గత ఏడాది ఏప్రిల్ లో జరిగిన టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలో పాసైన అభ్యర్థులు సర్టిఫికెట్లను తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. తిరుపతినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేశారు.

పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల యొక్క ఉత్తీర్ణత సర్టిఫికెట్లు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పాసైన అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్ ను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో చూపించి ఉత్తీర్ణత సర్టిఫికెట్లను తీసుకోవాలని ఆ ప్రకటనలో కోరారు.

సీపీఐ పట్టణ కార్యదర్శిగా దుర్గారావు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కార్యదర్శి కూరంగి మన్మధరావు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయనతోపాటు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఈవి నాయుడు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు పట్టణాలలో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆయా ఇళ్ల స్థలాలు పట్టణానికి దూరంగా నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో కేటాయించడం వలన చాలామంది పేదలు స్థలాల పట్ల శ్రద్ధ చూపలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని సిపిఐ పార్టీ ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ, ఖాతరు చేయకుండా ప్రభుత్వం ముందుకు వెళ్ళిందని కాకి లెక్కలతో 32 లక్షలు మందికి పట్టాలిచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాల పట్ల సుముఖం చూపలేదన్నారు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం రూ.1,80,000 మాత్రమే ప్రకటించారని, ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి కావడం లేదని పేదలు ఎవరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదని వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు, పట్టాలు నిరుపయోగంగా మారాయన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి అదే విధంగా హామీ ఇస్తూ ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగిందని ఇంటి స్థలాల కేటాయింపు పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే అయినప్పటికీ, సిమెంటు ఇటుక, ఇసుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగాయి కాబట్టి రూ.5 లక్షల రూపాయలు పెంచి గృహ నిర్మాణం నకు సహాయం చేయాలని డిమాండ్ చేశారు. పేదల ఇల్లు నిర్మాణానికి సిమెంటు, ఇసుక, ఇనుము, కంకర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలని ఇళ్ల స్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో గ్రామాల్లో నివాసయోగ్యంగా గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సిపిఐ పార్వతీపురం పట్టణ కార్యదర్శిగా సింహాద్రి దుర్గారావును నియమిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, నియోజకవర్గ కార్యదర్శి ఈ.వి నాయుడులు తెలిపారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కూరంగి గోపినాయుడు, రాంబాబు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పశువైద్య శిబిరాలు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని దయానిధిపురం, జానుమల్లువలస, ఎగోటి వలస, అనంతరాయుడుపేట, వెంకటాపురం గ్రామాలలో బుధవారం పశువైద్య శిబిరాలు పశువైద్యాధికారులు ఏడి డాక్టర్ దీనకుమార్, పశు వైద్యులు డాక్టర్ రామారావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పశు సంవరక శాఖ ఏడి డాక్టర్ దీనకుమార్ మాట్లాడుతూ పాడిపశువులుగల రైతులు గ్రామాల్లో జరిగే పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరాలలో 323పశువులకు టీకాలు వేసామని తెలిపారు. అలాగే గర్భధారణ సంబంధించి వ్యాధులకు తనిఖీలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. 2436 గొర్రెలకు, మేకలకు డివార్మింగ్ టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పశువైద్య సిబ్బంది, సచివాలయ పశువైద్య సహాయకులు, గోపాలమిత్రలు రైతులు పాల్గొన్నారు. పశువైద్య శిబిరాలకు సంబంధించి కరపత్రాలు కూడా అందజేయడంతో పాటు వాల్ పోస్టర్ల ప్రదర్శన నిర్వహిస్తున్నారు.

గత వైసిపి ప్రభుత్వంలో రూ 1.40కోట్లు ఆర్థిక విధ్వంశం

తెలుగుదేశం పార్టీ పాలకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ పడాల భూదేవి

విశాలాంధ్ర -సీతంపేట : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాలకొండ నియోజక వర్గ ఇన్చార్జ్ పడాల భూదేవి విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రూ.1.40కోట్లు ఆర్థిక విధ్వంసానికి పాల్పడిన నేపధ్యంలో, ప్రస్తుత కూటమి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ, అభివృద్ధికి ఆటంకంగా గత ప్రభుత్వ వైఫల్యాలు ఉన్నాయి అన్నారు. గత ప్రభుత్వం చేసిన వైఫల్యాలు, విద్వాంసాలను దాటుకుంటూ, రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతూ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందిస్తూ, పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సవర. కుంపి, మాజీ ఎంపీటీసీ జయలక్ష్మి, సవర మోహన్ పాల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రేఖా నెంబర్ 810/2017/ఏ1, తేది. 21.01.2025దీ.

పురపాలకసంఘ కార్యాలయం,
పార్వతీపురం

బహిరంగ వేలం ప్రకటన

పార్వతీపురం పురపాలక సంఘమునకు సంబంధించి 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు గాను అనగా తే.01.04.2025దీ నుండి తే. 31.03.2026దీ వరకు రోజవారి మార్కెట్ మరియు పురపాలక సంఘ పరిధిలో గల వివిధ ఏరియాలు నందు రోడ్డు మార్జిన్ మరియు పురపాలక సంఘ పరిధిలో కమేళా యందు ఆశీలు వసూలు వేసుకునే హక్కు పొందుటకు గాను తే.07.02.2025దీ శుక్రవారం ఉదయం గం.11.00లకు కమీషనరు వారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని పురపాలక సంఘ కార్యాలయపు ఆవరణలో బహిరంగ వేలం పాట నిర్వహించబడును. సదరు వేలం పాటలో పాల్గొనువారు ఈ దిగువ సుదహరించిన ధరావత్తు మొత్తము మరియు సాల్వెన్సీ ధృవీకరణ పత్రముతో వేలంపాటలో పాల్గొనవచ్చునని తెలియజేయడమైనది. ఇంకను అదనపు సమాచారం కొరకు పురపాలక సంఘ కార్యాలయం పనిచేయు వేళల యందు రెవెన్యూ విభాగములో తెలుసుకొనవచ్చును.

	వివరాలు	ధరావత్తు	సాల్వెన్సీ
1.	రోజువారి మార్కెట్ యందు మరియు పురపాలకసంఘ పరిధిలో గల వివిధ ఏరియాలు నందు రోడ్డు మార్జిన్ మరియు పురపాలక సంఘ పరిధిలో కమేళా యందు ఆశీలు వసూలు చేసుకొనే హక్కు పొందు నిమిత్తం.	రూ. 4,00,000/- లు	రూ. 5,00,000/- లు

సం/- జి. శ్రీనివాసరాజు
కమిషనరు (యఫ్.ఎ.సి),
పార్వతీపురం పురపాలక సంఘం

పశు ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోండి

విశాలాంధ్ర-ఎటపాక : మండలంలోని నెల్లిపాక గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సంధర్బంగా డాక్టర్ మహేశ్వర్ రెడ్డీ మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణ పాల ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించ డానికి ప్రభు త్వం ఉచితంగా గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తుందన్నారు. ఈ శిబిరాల ద్వారా పశు వైద్య చికిత్సలు, నట్టల నివారణ మందుల పం పిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్స, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన వంటి సేవలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ ప్రభాకర్ ఏ హెచ్ ఎస్ ఎస్ ధర్మరాజు, సాయికుమార్, అల్లేష్, రాజు, రమేష్ తదితరులుపాల్గొన్నారు.

వ్యక్తులు కోసం కాకుండా వ్యవస్థ కోసం అధికారులు పనిచేయండి : ఎంపీపీ శెట్టి పద్మావతి

విశాలాంధ్ర-కురుపాం : వ్యక్తులు కోసం పరితపించకుండా వ్యవస్థకోసం, ప్రజలు కోసం అధికారులు పనిచేయాలని ఎంపీపీ శెట్టి పద్మావతి అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జె. ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో సర్పంచులకు, ఎంపీటీసీలకు తెలియకుండా కార్యక్రమాలు జరుగుతున్నాయని అది సమంజసం కాదని మండల అభివృద్ధికి వైసీపీ సర్పంచ్ లు ఎంపీటీసీలు వ్యతిరేకము కాదని అధికారులు అందరూ గ్రామస్థాయిలో ప్రభు కార్యక్రమాలు నిర్వహించే సమయంలో స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేసి నిర్వహించాలని, ఎలాంటి హోదా లేని వ్యక్తులు చెప్పినట్టు విని వ్యవస్థను తప్పుదారి పట్టించకుండా ఉండాలని మండిపడ్డారు. మండల విద్యాశాఖ అధికారి ఎన్. సత్యనారాయణ కు ఉదయపురం సర్పంచ్ బి. అరుణకుమారి మాట్లాడుతూ ఉదయపురం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పక్కా భవనం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ప్రతి సమావేశంలో సమస్య గూర్చి మాట్లాడుతున్నప్పటికీ పరిష్కారం అవ్వట్లేదు అని ప్రశ్నించారు.

పాఠశాల స్థల వివాదం కోర్టు పరిధిలో ఉండడం వల్ల జాప్యం జరుగుతుందని ఎంఈఓ తెలిపారు. కురుపాం ఎంపీటీసీ సంతోషిని మాట్లాడుతూ మండల కేంద్రంలో గల ఏపీ ఆదర్శ పాఠశాల వద్ద మధ్యాహ్న భోజనం బాగుండట్లేదని దానివల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని సమావేశం దృష్టికి తీసుకురాగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రత్యేక కమిటీ వేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందాల చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సర్పంచులకు, ఎంపీటీసీలకు తెలియకుండా వ్యవసాయ శాఖ కార్యక్రమాలు గ్రామస్థాయిలో జరుగుతున్నా యని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ శెట్టి పద్మావతి మాట్లాడుతూ స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలకు తెలియకుండా గ్రామస్థాయిలో కార్యక్రమం సమంజసం కాదని ఇకనుంచి ప్రతీ కార్యక్రమం తెలియజేయాలని ఏవోకు ఆదేశించారు. గ్రామ స్థాయిలో విద్యుత్ లైన్మెన్లు ఎవరూ కూడా సక్రమంగా పనిచేయడం లేదని సర్పంచులందరూ మూకుమ్మడిగా ఫిర్యాదు చేశారు. ఏఈ మాట్లాడుతూ లైన్మెన్ లందరికీ సమావేశం ఏర్పాటు చేసి వారు గ్రామ స్థాయిలో చేయవలసిన విధులు బాధ్యతలు గూర్చి వివరించి సక్రమంగా పనిచేసేలా చేస్తానని హామీ ఇచ్చారు. వివిధ శాఖలు అధికారులు వారు శాఖకు సంబంధించిన నివేదిక లనుసమావేశంలో తెలిపారు.

క్రాస్ ప్రోగ్రాంలకు సహకరించండి :ఎంపీడీవో

ఎంపీడీఓ ఉమామహేశ్వరి మాట్లాడుతూ రానున్న వేసవికాలం లో క్రాస్ పోగ్రామ్ అన్ని పంచాయతీ లలో నిర్వహిస్తున్నామని ప్రతి గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా సర్పంచులు, ఎంపీటీసీలు బాధ్యత తీసుకొని వారి పరిధిలోగల బోర్లను మరమ్మత్తులు చేపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జి. సుజాత, జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ నిషార్,ఆర్డబ్ల్యూస్ డి ఈ కె. నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ బి. అన్నాజీరావు, వివిధ శాఖల మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఏకలవ్య పాఠశాల భూ బాధితుల ఆందోళన

విశాలాంధ్రదుంబ్రిగూడ : మండల కేంద్రంలోని ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి స్థలం ఇచ్చిన బాధిత గిరిజనులు ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించాలని కోరుతూ నిరసన ఆందోళనలు బుధవారంతో ఏడు రోజులుగా కొనసాగుతుంది. ఏకలవ్య పాఠశాల నిర్మాణం జరుగుతున్న ప్రాంగణంలో భూ దాతలు నిరసన శిబిరాన్ని ఏర్పాటు చేసుకొని బైఠాయించి ఉన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ పాఠశాల నిర్మాణానికి స్థలం ఇస్తే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న అధికారులు తమ పట్టా భూములను ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలి అంటూ ప్రాధేయ పడుతున్న అధికార యంత్రాంగం స్పందించకపోవడం చాలా బాధాకరమైన విషయమని బాధిత గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడు రోజులుగా తమ పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా తమకు న్యాయం చేయాలంటూ ఆందోళన చేస్తున్న అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లే వహించడం సరికాదన్నారు. పాఠశాల నిర్మాణానికి స్థలం ఇచ్చిన నాలుగు కుటుంబాలకు న్యాయం చేసేంతవరకు నిరసన ఆందోళనలు చేపడుతూనే ఉంటామని బాధితులు స్పష్టం చేశారు. భూ బాధితుల నిరసన కు కాఫీ బోర్డు సభ్యుడు విశ్వనాథం, మాజీ ఎంపీటీసీ టీ.రామదాసు, ఏకలవ్య పాఠశాల చైర్మన్ కామేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి కే పరశురాంలు మద్దతునిచ్చారు.

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ అల్లూరి జిల్లా కార్యదర్శిగా బొంతు చక్ర

విశాలాంధ్ర-దేవీపట్నం : దేవీపట్నం మండలం ఇందుకూరు పేట గ్రామానికి చెందిన మండల ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ బొంతు చక్రిని సమాచార హక్కు సాధన చట్టం కమిటీ అల్లూరి జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. కార్యదర్శిగా నియమించడంతో ఇందుకూరుపేట సర్పంచ్ కారం కృష్ణ బాబు,,ఆదివాసి రాష్ట్ర జేపీసీ వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మండల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యలగడ నాగేశ్వరరావు, బిజెపి మండలాధ్యక్షుడు కారం రామన్న దొర తోటి పాత్రికేయ మిత్రులు, పలు పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు పలు సంఘాల నాయకులు అభినందనలు తెలియజేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి బొంతు చక్రి మాట్లాడుతూ అవినీతి అక్రమాలను వెలికి తీసి న్యాయస్థానం ద్వారా పరిష్కరించడం, నిరుపేద సామాన్యులకు న్యాయ సలహాలు అందివ్వడం ప్రజల సమస్యల ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అన్ని విభాగాల్లో ఆర్.టీ.ఐ చట్టం అమలు జరిగే వరకు చర్యలకు కృషి చేయడం సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడం విద్యా వైద్యంలో ఉన్న లోపాలు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం మానవ హక్కుల ఉల్లంఘనకు నిరోధించడం ప్రభుత్వ ఆస్తులు కాపాడటం ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడటం ప్రభుత్వ కార్యాలయాలులో అవినీతి అ అసమర్థ అధికారులను ఆధారాలతో నిరూపించి సమాజంలో దోషులుగా నిలబెట్టడం అవినీతి అక్రమాలపై రాజీలేని పోరాటం లీగల్ ప్రొసీజర్‌తో పనిచేయడం ప్రతి గ్రామంలో రెవెన్యూ, అటవీ,,చెరువుశిఖాలు, బంచరాయి బంజరు, పోరంబోకు, గ్రామకంఠం భూములు లెక్క తేల్చడానికి కృషి చేయడం,భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవడం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ వినతులు విజ్ఞప్తులు స్వీకరించడం వాటిలో ఉన్నత అధికారులకు ఇవ్వడం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంస్థ కృషి చేస్తుంది రాజకీయ పార్టీలతో ఎలాంటి సంబంధం లేకుండా మానవ సంబంధాలు మానవ హక్కులు మెరుగుపరచడం మానవత్వాన్ని ఉంచడం ఏ జెండాతో ముందుకు పోవడం సంస్థ ప్రధాన ఉద్దేశం అని తెలియజేశారు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ చంటి ముదిరాజ్, ఇతర కార్యవర్గ సభ్యులకు ధన్యవాదములు తెలియజేశారు.

పీసా గ్రామసభ కమిటీలకు అవగాహన తరగతులు

విశాలాంధ్ర-రంపచోడవరం : ఏజెన్సీ ప్రాంతంలోని నూతనంగా ఎన్నిక కాబడిన పీసా కమిటీ సభ్యులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరం మండలం పందిరి మామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో ఏజెన్సీలోని 120 పంచాయతీ పరిధిలోగల నూతనముగా ఎన్నిక కాబడిన పీసా కమిటీ ఉపాధ్యక్షులకు, కార్యదర్శులకు, పంచాయతీ సర్పంచులకు పీసా గ్రామ కమిటీ అధికారాలపై, తీర్మానాలపై ఒకరోజు అవగాహన శిక్షణ కార్యక్రమానికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో సర్పంచులు, నూతనముగా ఎన్నిక కాబడిన పీసా కమిటీ సభ్యులైనటువంటి ఉపాధ్యక్షులు, కార్యదర్శులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఒక వారధిగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ పిసా కమిటీ సభ్యులు పీసా చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయుచున్న పథకాలు పిసా చట్టం ద్వారా గ్రామసభ తీర్మానలతో అమలు చేయుటకు పీసా చట్టం సభ్యులందరికీ అవగాహన ఉండే విధంగా మేము ఏర్పాటు చేసిన పుస్తకాలు చదివి పూర్తిగా అవగాహన చేసుకోవాలని ఆయన అన్నారు. మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొంతమేరకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. కొన్ని గిరిజన ప్రాంతాలలో 617 పంచాయతీలలో 37 మండలాల్లో షెడ్యూల్ ప్రాంతముగా కేంద్ర ప్రభుత్వం గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతంలో గిరిజనులతో ఎన్నిక కాబడిన పీసా కమిటీ గ్రామ సభలకు ప్రత్యేకమైన అధికారాలు ఉంటాయని ఆయన అన్నారు. పిసా గ్రామసభల పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నవి, ఎంతమంది జనాభా ఉన్నది, ఎంతమంది పురుషులు ఉన్నది, ఎంతమంది మహిళలు ఉన్నది వివరాలని అందుబాటులో పెట్టుకోవాలని ఆయన అన్నారు. పిసా గ్రామసభల పరిధిలో గ్రామాల అభివృద్ధికి అదేవిధంగా మౌలిక సదుపాయాలకు సంబంధించిన తీర్మానాలు గ్రామ సభల ద్వారా పీసా కమిటీ చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని వివిధ గిరిజన తెగలకు సంబంధించిన సంస్కృతిక సాంప్రదాయాలు కాపాడుకునే బాధ్యత సంబంధిత గిరిజన తెగలపై ఉందని

ఆయన అన్నారు. సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకునే విధంగా వివిధ తెగలకు సంబంధించిన సమావేశాలు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు. ఫిబ్రవరి నెల నాలుగో తారీఖు నుండి మండల స్థాయిలో సర్పంచులకు, పిసా ఉపాధ్యక్షులకు, కార్యదర్శులకు పిసా చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని వివిధ గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు తీసుకొనుటకు 7కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలోని గిరిజనులు సంస్కృతిక సాంప్రదాయాలు కాపాడుకుంటూ మీ మీ గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా పీసా గ్రామ కమిటీల ద్వారా తీర్మానాలు చేయాలని ఆమె అన్నారు. పీసా కమిటీ ద్వారా అందరూ కలిసికట్టుగా విద్యా, ఆరోగ్యం, తాగునీరు, రహదారులు, మౌలిక సదుపాయాలు తదితర ఏర్పాటుకు గ్రామ సభల ద్వారా తీర్మానాలు చేసుకోవచ్చని ఆమె అన్నారు. ఈ గిరిజన ప్రాంతంలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అదేవిధంగా 1/70 ప్రకారం గిరిజనేతర్లకు భూముల అమ్మ వద్దని ఆమె అన్నారు. ఈ ప్రాంతంలోని గిరిజనుల భూములు గిరిజనులకే దక్కాలని ఆమె అన్నారు. ఏజెన్సీలోని వివిధ గిరిజన తెగలకు అర్హులైన వారికి పూర్తిస్థాయిలో పరిశీలన చేసి పీసా గ్రామ సభల ద్వారా కుల సర్టిఫికెట్లు మంజూరు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. అదేవిధంగా దొంగ సర్టిఫికెట్లకు ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించ వద్దని ఆమె అన్నారు.రాష్ట్ర గిరిజన అడ్వైజర్ పళ్ళ త్రినాధ రావు మాట్లాడుతూ ఏజెన్సీకి 5వ షెడ్యూల్ ఏరియా గా ఆంధ్రప్రదేశ్లోని గిరిజన ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా గిరిజన ప్రాంతంలోని గిరిజనులకు కొన్ని చట్టాల ద్వారా ప్రత్యేకమైన హక్కులు గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ పీసా చట్టం ద్వారా గిరిజనులకు ఉక్కు కవచముగా గిరిజనులకు గ్రామసభ తీర్మానాలు చేసుకునే విధంగా హక్కులు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. ట్రైబల్ సప్లై నిధులు గిరిజన ప్రాంత అభివృద్ధికి మాత్రమే ఖర్చు పెట్టాలని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతంలోని గిరిజన వనరులు మీ మీ పరిధిలో ఉన్న గిరిజనలకు మాత్రమే దక్కాలని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతంలోని మైదాన ప్రాంతం నుండి వచ్చి ఎట్టి పరిస్థితుల్లోనూ వడ్డీ వ్యాపారం చేయరాదని అదేవిధంగా వడ్డీ వ్యాపారం చేయాలంటే సబ్ కలెక్టర్ వారి అనుమతులు తప్పకుండా ఉండాలని ఆయన తెలిపారు. పిసా కమిటీలకు అర్థమయ్యే రీతిలో తెలుగులో బుక్లెట్లు తయారు చేయడం జరిగిందని ప్రతి పీసా కమిటీ సభ్యులు ఈ బుక్లెట్ పూర్తిస్థాయిలో చదివి పూర్తిగా అవగాహనతో ఉండాలని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేయుచున్న పథకాలు పీసా గ్రామ సభల ద్వారా మీ మీ గ్రామాలకు సంబంధించిన గిరిజనులకు తెలియజేయాలని ఆయన అన్నారు. మీమీ గ్రామాలకు సంబంధించిన వివిధ రకాలైన సదుపాయా లకు సంబంధించిన సమస్యలను గ్రామసభల తీర్మానాలతో అధికారులకు సమర్పించాలని ఆయన అన్నారు. ఏజెన్సీ లోను అన్ని మండలాల పరిధిలో గల గ్రామాలు అభివృద్ధి పరచుకునే విధంగా సర్పంచులు, పీసా ఉపాధ్యక్షులు, పిసా కార్యదర్శులు ఎప్పటికప్పుడు చర్చించుకుని గ్రామ సభల ద్వారా తీర్మానాలు చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీ లోను అన్ని పంచాయతీలు ఒక మోడల్ పంచాయతీలుగా అభివృద్ధి చేసుకునే బాధ్యత నూతనముగా ఎన్నిక కాబడిన పీసా కమిటీ సభ్యులపై ఉందని ఆయన అన్నారు. నూతనముగా ఎన్నిక కాబడిన పీసా కమిటీ సభ్యులు వివిధ రకాలైన తీర్మానాలు చేసేటప్పుడు ఆయా గ్రామాలకు చెందిన గిరిజన ప్రజలకు తెలియపరచాలని ఆయన అన్నారు. ముందుగా పీసా చట్టమునకు సంబంధించిన బుక్లెట్లను ప్రాజెక్ట్ అధికారి వారితో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ జనరల్ డీఎన్వి రమణ, సబ్ డిఎఫ్ఓ అనూష,ఉపాధి హామీ పథకం ఎపిడి జి.శ్రీనివాసరావు, ఎంపీడీవో యస్. శ్రీనివాసరావు దొర, పిహెచ్ఓ కే.చిట్టిబాబు, పిఎఓ యల్. రాంబాబు, ఏడిఏ సిహెచ్ కెవి చౌదరి, వ్యవసాయ శాఖ అధికారి కె.లక్ష్మణ్, డిపిఎం అపర్ణ, పీఎంయు ప్రతినిధులు, వైటిసి మేనేజర్ సుధీష్, మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సిఐ, ఏజెన్సీలోను అన్ని గ్రామాలకు సంబంధించిన సర్పంచులు, నూతనముగా ఎన్నిక కాబడిన పిసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు కటాఫ్ డేట్ చట్టంలో ఉందా?

పెండింగ్ అర్జీలు పరిశీంచాలని బాధితులు విజ్ఞప్తి

విశాలాంధ్ర-దేవీపట్నం : పోలవరం ప్రాజెక్టు లో నిర్వాసిత ఆరు పంచాయితీలలోని 44గ్రామాలు లో భూ సేకరణ షెడ్యూల్ తేదీలను ఎల్ ఎం సి అధికారులు కటాఫ్ తేదీలు భూసేకరణ చట్టం 2013 అంటూ ఉందో లేదో పక్కన పెడితే దాన్ని భూతంగా చూపి నిర్వాసితులను నిండా ముంచారని నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముంపు గ్రామాల్లో 2005సంవత్సరం నుండి నేటి వరకు ఏ ఫీసా చట్టం ప్రకారం అధికారులు వెల్లడి చేయలేదు. ఈ కటాఫ్ తేదీ భూతాన్ని చూపించి పోలవరం ప్రాజెక్టు సర్వే అధికారులు అమాయక నిర్వాసిత ప్రజల ఉసురు పోసుకుంటున్నారు.గత ఐదు సంవత్సరాలు వైఎస్సార్ ప్రభుత్వంలో నిర్వాసితులు పెట్టుకున్న పునః పరిశీలన అర్జీలు దవలేశ్వరంలో ప్రాజెక్టు అడ్మిస్ట్రేటర్ వారి ఆఫీసులో గుట్టలు గుట్టలు గా మగ్గిపోతున్నాయి. అలాగే రంపచోడవరం ఆర్ అండ్ ఆర్ పరిపాలన ఆఫీస్ లో అప్పీల్ ఆర్ అండ్ ఆర్ అర్జీలు కుప్పలు తెప్పలుగా పెండింగ్ లో ఉన్నాయి. ఈ పునః పరిశీలన అప్పీల్ అర్జీలు పరిష్కరించినట్లు అయితే ఎంతో మంది బాధిత నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిలు మంజూరు అవుతాయని ఎదురు చూస్తున్నారు. నిర్వాసిత గ్రామాల్లో నిర్వాసితులకు గల పాత ఇండ్లకు ఎల్ ఎం సి యూనిట్ -1రాజమండ్రి వారు నగదుగా నష్ట పరిహారం మంజూరు చేయించారు. కానీ ఇంటికి ఇళ్ళు మాత్రం మంజూరు చేయ లేదు.ఇండ్లు లేక నిర్వాసితులు అద్దె ఇళ్లల్లో మగ్గి పోతున్నారు. సదరు నిర్వాసితులు అన్ని గుర్తింపు కార్డులు ఉండీ అర్హులు అయినా అర్జీలు పెండింగ్ లో ఉండటం వల్ల అసలు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి మంజూరు అవుతుందో? అవ్వదా?అనే అంశం తేల్చుకోలేక నిరాశ తో అప్పులుతో బాధ పడుతూ జీవచ్ఛావాలుగా బతుకు తున్నారు. ఇప్పటికైనా తెలుగుదేశం ప్రభుత్వం పెండింగ్ పునః పరిశీలన అప్పీలు అర్జీలు పరిస్కార దిశగా పని చేయాలని నిర్వాసితులు కోరుతున్నారు.

ఐటీడీఏ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : పిఓ సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-సీతంపేట : ఉమ్మడి జిల్లాలైన శ్రీకాకుళం జిల్లాలో, 16 సబ్ ప్లాన్ మండలాలు మరియు పార్వతీపురం మన్యంలో4 సబ్ ప్లాన్ మండలాలు మొత్తం 20 సబ్ ప్లాన్ మండలాల పరిధిలో ఉన్న గిరిజన గ్రామాల అభివృద్ధి పై రెండు జిల్లాల కలెక్టర్ల అభిప్రాయాలతో ప్రత్యేక దృష్టి సారిస్తామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి. యశ్వంత్ కుమార్‌రెడ్డి తన సాంబార్లో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో తెలియజేశారు. 17 జిపిఎస్ స్కూల్ భవనాల మరమ్మతులకు సర్వ శిక్ష అభియాన్ నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. సీతంపేట బాలికల ఆశ్రమ పాఠశాలలో త్రీఫేస్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పది లక్షలతో ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా శ్రీకాకుళం జిల్లా పరిధిలో మూడు ఆశ్రమ పాఠశాలలో ఐఏపీ నిధులతో త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని పిఓ తెలిపారు. అదేవిధంగా కిల్లోయి గ్రామంలో

మూడు నాలుగు ఎకరాల భూములలో కోల్ ఇండియా వారి ఆధ్వర్యంలో గిరిజన స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనేమియా టెస్టులు 222 మందికి చేయగా 60 పాజిటివ్ కేసులు నమోద్ అయ్యాయి అని తెలిపారు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందిఅన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కాంపౌండ్ వాల్స్, ఇంటర్నల్ సిసి రోడ్లు అవసరం ఉన్నచోట మంజూరు చేయడం జరుగుతుందన్నారు, అన్ని పీహెచ్సీల్లో అవసరమైన మందులు అన్ని అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు, అదేవిధంగా ఐటిడిఏ ఆధ్వర్యంలో ఉద్యానశాఖ వారి ఆధ్వర్యంలో గిరిజన రైతులకు పంపిణీ చేసిన మారిషస్ పైనాపిల్ రకం 98 శాతం మొక్కలు విజయవంతంగా పెరుగుతున్నాయని ఏడాదిలోపే పంట చేతికి వచ్చి ఆర్థికంగా అభివృద్ధి చెందడం జరుగుతుంది గిరిజన రైతులు ఆనందంలో ఉన్నారని తెలిపారు. భామిని ఏకలవ్య పాఠశాలను ప్రారంభించి విద్యార్థులకు విద్యను అందించడం జరుగుతుందని, ఇంటర్నల్ సిసి రోడ్లు, కాంపౌండ్ వాల్స్, మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో నిధులు మంజూరైన వెంటనే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మెళియాపుట్టి ఏకలవ్య పాఠశాలలో కాంపౌండ్ వాల్, సిసి రోడ్స్ నిర్మాణాలు జరుగుతున్నాయి అన్నారు. అదేవిధంగా ఆర్టికల్ 275 నిధులతో పలు అభివృద్ధి పనులు చేయబడడం జరుగుతుంది పీఎం జన్మన్ ద్వారా 31 మల్టీపర్పస్ భవన నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని జూన్, జూలై మాసంతాలకు పూర్తిచేసి అందుబాటులో తీసుకొస్తాం అన్నారు. మారుమూల ఎత్తైన గిరిజన గ్రామాలకు ఎంజిఎన్ఆర్జిఎస్ నిధులతో రహదారులు మంజూరు చేసి పూర్తి చేయడం జరుగుతుంది అని, అదేవిధంగా టూరిజం ఆధ్వర్యంలో ఆదలి వ్యూ పాయింట్ ప్రమాదకర మలుపుల వద్ద రోడ్డు వెడల్పు చేయడంతో పాటు రక్షణ గోడలు నిర్మించుటకు ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ కు పంపించడం జరిగిందని అదేవిధంగా అర్హులైన గృహ నిర్మాణ లబ్ధిదారులు పీఎం జన్మన్, 2.0 ద్వారా గృహ నిర్మాణాలు మన్యంలో చేపడుతున్నారని ఐటీడీఏ పీవో తెలిపారు.

1/70 చట్టం జోలికి వస్తే ఖబడ్దార్

స్పీకర్ వ్యాఖ్యలు వెనుకకు తీసుకోవాలి... ఆదివాసీ గిరిజన సంఘాల డిమాండ్

విశాలాంధ్ర-బెలగాం : విశాఖ వేదికగా నిర్వహించిన పెట్టుబడుదారుల సదస్సులో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 1/70 చట్టంపై సడలింపులు చేయాలని చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనుకకు తీసుకోవాలని ట్రైబల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఇంటికుప్పల రామకృష్ణారావు, గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి ఆదివాసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల సమయంలో కురుపాం వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పాలకొండ వేదికగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జీఓ నెంబర్.3 ను పునర్ధరించి ఆదివాసీ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని షెడ్యూల్డ్ ప్రాంత గిరిజన డీఎస్సీ నియామకాల చేపట్టాలని డిమాండ్ చేశారు. కానీ స్పీకర్ స్థాయిలో ఉండి రాజకీయాలలో అపార అనుభవం ఉండి ఆదివాసీలకు గుండెకాయ లాంటి 1/70 చట్టంను సడలించాలని వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. స్పీకర్ వ్యాఖ్యలు వెనుకకు తీసుకోకపోతే రాష్ట్రంలో ఉన్న ఆదివాసీలంతా ఏకమై ఉద్యమాన్ని తీవ్ర ఉద్రిక్తత చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసులు బిడ్డిక ధర్మారావు, ఆరిక వెంకట్రావు, శ్రీను, సవర్ రాజు, అనీల్, గణేష్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కార్యాలయంలో వ్యక్తి హల్‌చల్

సిబ్బందితో దురుసుగా ప్రవర్తన

ప్రముఖ రాజకీయపార్టీ అధ్యక్షుడిని,మీ అంతు చూస్తానంటూ బెదిరింపు

పోలీసులను ఆశ్రయించిన సిబ్బంది

విశాలాంధ్ర-సాలూరు : ఉపాధిహామీ పథకం కార్యాలయంలో ఒక ప్రవేట్ వ్యక్తి హల్‌చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఓ ప్రముఖ జాతీయ రాజకీయ పార్టీకి చెందిన మండల అధ్యక్షుడిని అంటూ కార్యాలయ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించిన సంఘటన పై ఎపిఓ రామకృష్ణ ఈనెల 25వ తేదీన పట్టణ పోలీసులకు పిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.పెదబోరబంద పంచాయితీ బొడ్డవలస గ్రామానికి చెందిన జనార్ధన్ అనే వ్యక్తి 24వ తేదీ సాయంత్రం ఉపాధిహామీ కార్యాలయానికి వచ్చి అక్కడ సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేశాడని,సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషిస్తూ అంతుచూస్తానని బెదిరించడంతో పాటు మస్టర్ పుస్తకాలను తీసుకున్నాడని, ఆఫీసులో కుర్చీలను కాలితో తన్నాడని,ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడిన జనార్ధన్ పై చర్యలు తీసుకోవాలని పిర్యాదు కాపీలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే సదరు వ్యక్తిపై పిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు కాకుండా కొంతమంది వ్యక్తుల సమక్షంలో రాజీకి ప్రయత్నాలు చేస్తున్నట్లు బయట ప్రచారం జరుగుతుంది. ఇప్పుడు కేసు నమోదు చేస్తే అదే వ్యక్తి సమాచారహక్కు చట్టం ప్రకారం సమాచారం అడిగి వాటిలోని లోపాలతో ఇబ్బందులకు గురిచేస్తాడని భావించి ఉపాధి సిబ్బంది వెనక్కి తగ్గినట్లు తెలుస్తుంది. పోలీసులు కేసు నమోదు చేయకుండా జనార్ధన్ ను పిలిచి మందలించడంతో పాటు జనార్ధన్ ఉపాధి కార్యాలయానికి ఎవరి ప్రోద్భలంతో వచ్చాడో తెలుసుకోవాలని ఉపాధి అధికారులు పోలీసులను కోరినట్లు తెలుస్తుంది. ఇదిలాఉండగా ఉపాధిహామీ ఎపిఓ రామకృష్ణ నాయుడు తొలుత పిర్యాదు చేసి ఆ తరువాత వెనక్కి తగ్గడంపై మిగిలిన కార్యాలయ సిబ్బంది బాహాటంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు ఆనోట ఈనోట వినిపిస్తుంది. కార్యాలయానికి వచ్చి హల్‌చల్ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవడానికి వెనకాడితే ఉద్యోగులకు ఇంకేమి రక్షణ ఉంటుందని వారంతా వాపోతున్నట్లు సమాచారం. ఈవిషయంపై ఎపిఓ రామకృష్ణను వివరణ కోరగా జనార్ధన్ అనే వ్యక్తి వచ్చి హల్‌చల్ చేయడం వాస్తవమేనని ఆ మరుసటి రోజు కొంతమంది తో వచ్చి క్షమించమని వేడుకొన్నాడని దీనితో పునరాలోచనలో పడ్డామని తెలిపారు.

చలి ఉత్సవానికి చురుగ్గా జరుగుతున్న ఏర్పాట్లు

విశాలాంధ్ర-అరకులోయ : చలి ఉత్సవం పర్యాటకులకు కను విందు చేయబోతోంది. ఆంధ్రా ఊటీ అరకులోయ కేంద్రంలో చలి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. చలి అరుకు ఉత్సవం 25 నిర్వహణకు ఏర్పాట్లు చురుగ్గా జరుతున్నాయి. ఈనెల 31, వచ్చేనెల 1,2 తేదీల లో అరకులోయలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో చలి అరకు ఉత్సవానికి అధికార యంత్రాం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. అరకులోయ అందాలు, గిరిజన ఆచార సాంప్రదాయాలను ప్రతిబింభించే విధంగా ఉత్సవం ఏర్పాటు చేస్తున్నారు. ప్యారా గ్లైడింగ్, హాట్ ఎయిర్ బెలూన్ మూడు రోజుల పాటు, రంగ వల్లులు ధింసా నృత్యం, వివిద గిరిజన నృత్యాలు ఏర్పాటు చేస్తున్నారు. పద్మాపురం గార్డెన్లో పూల ప్రదర్శన చేయడం జరుగుతుంది. వివిద రాష్ట్రాల నుండి గిరిజన కళాకారులు అరుకు ఉత్సవంలో పాల్గొంటారు. దేశ నలు మూలల నుండి గిరిజన కళాకారులు వస్తున్నారు.గిరిజన ఉత్పత్తులతో ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. గిరిజన ఫుడ్ కోర్టు, బస్తర్ బ్యాండ్ ఏర్పాటు చేస్తున్నారు. గిరిజన ధింసా నృత్యం, గిరిజన ఫ్యాషన్ షో నిర్వహిస్తారు. పారాగ్లైడింగ్, హాట్ ఎయిర్ బెలూన్ ను అందుబాటులోకి తీసుకుని వచ్చారు.అదేవిధంగా హెలీకాప్టర్లో విహరించడానికి ఏర్పాటు చేసారు. సందర్శకులకు ఎటువంటి అసౌకర్య కలగకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయి. బొర్రా జంక్షన్ నుండి డిగ్రీ కళాశాల మైదానం వరకు సైక్లింగ్ నిర్వహిస్తున్నారు. అరకు వ్యాలీ పట్టణంలో ఐదు కిలో మీటర్ల మారథాన్ రన్ నిర్వహిస్తారు. పర్యాటకులకు మూడు రోజులు పాటు మరపురాని తీపి జ్ఞాపకాన్ని మిగిల్చే విధంగా చలి అరకు ఉత్సావాన్ని నిర్వహిస్తున్నాము. పర్యాటకులను ఆకర్షించేలా అన్ని ఏర్పాటు చేస్తున్నాము. మూడు రోజుల పాటు వివిద కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము.

ఎస్‌సి కాలనీ సమస్య పరిష్కరించి ఆర్ అండ్ ఆర్‌లో కలపండంటూ వినతి

ఆర్ అండ్ ఆర్ కమీషనర్‌తో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పిన పిఓ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : పోలవరం ప్రాజెక్టు కాపర్ డ్యామ్ 41.15 కాంటూరు లెవల్ కు రేఖపల్లి అంబేద్కర్ కాలనీ (ఎస్ సి కాలనీ) 75 కుటుంబాలు పూర్తిగా జలమయం అవుతాయనీ తక్షణమే ఆర్ అండ్ ఆర్ సర్వే నిర్వహించి ఆర్అండ్ఆర్‌లో కలపాలని కోరుతూ బుదవారం చింతూరు పిఓ అపూర్వ భరత్‌కు రేఖపల్లి ఎస్సీ కాలనీ ప్రజలు వినతి పత్రం అందించారు. మండలంలోని రేఖపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్‌సి కాలనీ రేఖపల్లి రెవిన్యూ పరిధిలోగల 183, 184 నెంబర్లు గల సర్వే నెంబర్ల యందు నిర్మాణం చేయబడియున్న అట్టి ఇల్లు ప్రభుత్వం తలపెట్టిన పోలవరం ప్రాజెక్టు వద్ద కాఫర్ డ్యామ్ 41.15 కాంటూరు లెవల్‌కు ఈ కాలనీ పూర్తిగా జలమయం అవుతుందనీ ఆయనకు వివరించారు. అలాగే మా గ్రామం చుట్టు పై ఎగువభాగం ఐఎస్ఆర్ఎఫ్ఆర్ సర్వే రాళ్ళు ఐఎస్‌పి-ఎఫ్ఆర్ఎల్ 200 మీటర్లు పై భాగంలో కల్గియున్నయని మా గ్రామం భద్రాచలం వద్ద నీటిమట్టం 60 అడుగులు వరద వస్తే మా గ్రామం పూర్తిగా నీట మునిగిపోతుంద అని తెలిపారు. తక్షణమే ఆర్ అండ్ ఆర్ సర్వే నిర్వహించి ఎస్‌సి కాలని 75 కుటుంబాలకు సర్వే నిర్వహించి మెరుగైన ప్యాకేజీ ఇప్పించి పునరావాసం కల్పించాలని తెలపగా స్పందించిన పీవో మీ సమస్యను పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కమిషనర్ వారికి తెలిజేసి మీ సమస్య పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఆ గ్రామం యువకులు పెద్దలు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సందర్శన

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని సీతానగరం, పెదఅంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్ భాస్కరరావు బుధవారం సందర్శించారు. ఆయా ఆసుపత్రిలో మందుల స్టాక్, ల్యాబ్ టెస్టులు, వివిధ రకాల సర్వే అంశాలను పరిశీలించారు. సిబ్బంది హాజరను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 68 రకాల ఆరోగ్యపరమైన రక్త పరీక్షలు చేపడుతున్నామని, అలాగే గర్భిణీల రక్తహీనత లేకుండా ముందస్తుగా వారికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వివిధ రకాల రికార్డులు పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో వైద్యులతోనూ, వైద్యసిబ్బందితో మాట్లాడి పలుఅంశాలను వివరించారు. ఈకార్యక్రమంలో నోడల్ అధికారి డాక్టర్ మంతిని వినోద్ కుమార్, వైద్య అధికారులు ఉషారాణి, రాధాకాంత్, పావని, సిసి శ్రీనివాసరావు ఈవోలు ఎస్వీ వెంకటరమణ, జి.సూర్యనారాయణ వైద్య సిబ్బంది సత్యవతి, వరలక్ష్మి, యుడిసి ఎం.మురళి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మీ బంగారు భవిష్యత్తుకు పునాది ఈ పరీక్షలే...

ప్రిన్సిపాల్ సవరపు రమణ



విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల పౌర శాస్త్ర అధ్యాపకులు వికెజి మహారాణ ఆధ్వర్యంలో ఫేర్వెల్ ఫంక్షన్ కళాశాల ప్రిన్సిపాల్ సవరపు రమణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ ఇంటర్మీడియట్ దశ మీ జీవితాలను నిర్ణయించేదని, మీరు వ్రాయబోయే పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లయితే ఇదే మీ జీవితానికి ప్రథమ పునాది అవుతుందని మీ తల్లిదండ్రుల ఆశయాలు కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణులై ఉన్నత శిఖరాలకు చేరుకొని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు మీరే వేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి ఎటుకూరి నాగేశ్వరరావు, కురుపాం కళాశాల ప్రిన్సిపాల్ ఉష, కళాశాల అధ్యాపకులు శివ ప్రసాద్, సతీష్, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజీ : 3
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
గురువారం 30, జనవరి 2025

ఫైలేరియా వ్యాధి నిర్మూలనకు శిక్షణ తరగతులు ఏర్పాటు

విశాలాంధ్ర-బలిజీపేట : మండలంలో జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమములో భాగముగా బలిజీపేట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫైలేరియా వ్యాధి నియంత్రణ కొరకు శిక్షణ తరగతులు డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు బుధవారము ఆయన మాట్లాడుతూ గత సంవత్సరములో సర్వే ఆధారంగా బలిజీపేట మండలంలో ఫైలేరియా కేసులు అధికంగా ఉన్నాయని తెలిపారు అందువలన వైద్య అధికారులు బృందాలుగా ఏర్పడి వచ్చేనెల 10వ తారీకు నుండి మందులు పంపిణీ చేయాలని శిక్షణ తరగతులలో తెలిపారు.డి ఈ సి మరియు ఆల్ బెంజోన్ మాత్రలు ఆశా వర్కర్లు ఇంటి వద్దకు వెళ్లి ఫైలేరియా మందులను తినిపించి వాటి ప్రయోజనాల గూర్చి తెలియజేయాలని వివరించారు ఈ కార్యక్రమంలో డి ఎం ఓ వై మనీ ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్ మెడికల్ ఆఫీసర్ కిరణ్మయి మరియు మాధురి డాక్టర్ శిరీష ఎడిషనల్ డైరెక్టర్ వీర్రాజు మరియు ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ అవార్డు గ్రహీతను సన్మానించిన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-సీతానగరం : రిపబ్లిక్ డే దినోత్సవం నాడు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో జాతీయ ఉత్తమ పంచాయతీగా ఎంపికై, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి చేతులమీదుగా అవార్డు పొందిన మండలంలో రామవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ పెంట సత్యంనాయుడు ను స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ప్రసాదరావు, పాఠశాల ఉపాధ్యాయులు వి.తవిటినాయుడు, కె.లక్ష్మీ నారాయణ, విద్యార్థులు, ఎండిఎం నిర్వాహకులు పాల్గొన్నారు.

స్పీకర్ అయ్యనపాత్రుడు వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి

- బాక్సైట్ తవ్వకాలకై 1/70 చట్టాన్ని సవరించాలని టి. ఏ.సి లో తీర్మానం పెట్టిన నాటి టి.డి.పి ప్రభుత్వం
- టి.ఏ.సి.లో ప్రభుత్వ తీర్మానాన్ని తీవ్రంగావ్యతిరేకించిన సి.పి.ఎం పార్టీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య
- 1/70 చట్టాని సవరించాలని స్పీకర్ చేసిన వాక్యాలను త్రివంగా ఖండించిన సి.పి.ఎం పార్టీ

విశాలాంధ్ర-జీకే విధి : అసెంబ్లీ స్పీకర్ అయ్యన పాత్రుడు వాక్యాలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఎం పార్టీ జికెవిది మండల కమిటీ కార్యదర్శివర్గ సభ్యుడు గడుతూరి సత్యనారాయణ డిమాండ్ చేశారు. విశాఖపట్నం కేంద్రంగా నిర్వహించిన ప్రాంతీయ పెట్టుబడిదారుల సదస్సులో గిరిజన చట్టాలను ఉద్దేశించి అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలను సిపిఎం పార్టీ జీకే వీధి మండల కమిటి తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఎం మండల కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు గడుతూరి సత్యనారాయణ చెప్పారు. గిరిజన ప్రాంతంలో 1/70 చట్టం సవరణ ద్వారానే ఏజెన్సీ ప్రాంతాల్లో పెట్టుబడులు వస్తాయని, అవకాశాలు ఉంటాయని స్పీకర్ వ్యాఖ్యలు చేయడం సరికాటదన్నారు. ఉన్నత పదవిలోను, రాజ్యాంగ పదవిలో ఉండి స్పీకర్ స్థాయిలో ఇటువంటి వాక్యాలు చేయకూడదని రాజ్యాంగం పేర్కొందన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాత్రం ఆదివాసీ చట్టాలపై, హక్కులపై వివాదాస్పద వాక్యాలు చేయడం దుర్మార్గమన్నారు. స్పీకర్ వాక్యాలు ప్రభుత్వ వైఖరిని ప్రకటించినట్లు ఆదివాసీ సమాజం భావిస్తుందని, ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ఒక టూరిజం పరిశ్రమ ద్వారానే సాధ్యమనే తప్పుడు అభిప్రాయంతో పాలకులు ఉన్నారని, ఏజెన్సీ ప్రాంతలను కార్పొరేట్ కంపెనీలో అప్పగించి కుట్ర జరుగుతోందని సి.పి ఎం పార్టీ బహిస్తోందన్నారు. ఇప్పటికి గిరిజన ప్రాంతంలో 1/70 చట్టాన్ని పాలకులు నిర్వీర్యం చేశారనీ, చట్టాన్ని అమలుచేయవలసిన ప్రభుత్వాలే టూరిజం పేరుతో వందలాది ఎకరాల భూములను ఇప్పటికి ఆక్రమించారని, 1/70 చట్టాన్ని సవరించాలని వ్యాఖ్యానించడం రాజ్యాంగ హక్కులను, ఆదివాసి చట్టాలను ధిక్కరించడం అవుతుందనీ చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి చిన్న తరహా పరిశ్రమలను ఐటిడిఏ ద్వారా ఏర్పాటు చేయవచ్చని సి.పి.ఎం పార్టీ కోరుతుందన్నారు. గతంలో బాక్సైట్ తవ్వకాలకు అడ్డుగా ఉందని 1/70చట్టానికి సవరణలు చేయాలని నాటి టీ.డి.పి ప్రభుత్వం గిరిజన సలహా మండలి (టీ.ఏ.సి)లో తీర్మానం పెట్టిందని అప్పుడు కూడా సి.పి.ఎం పార్టీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య ఆ నిర్ణయాలు తీవ్రంగా వ్యతిరేకించాలని గుర్తు చేశారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.

శ్రీశ్రీ గంగమ్మతల్లి జాతర మహోత్సవ ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర-ముంచింగిపుట్టు : అల్లూరి జిల్లా మార్చి నెల 3,4 తేదీలలో ముంచంగిపుట్టు మండల పరిధిలోగల సుజనకోట పంచాయతీ కేంద్రంలో వెలసిన శ్రీశ్రీ గంగమ్మతల్లి జాతర మహోత్సవ ఉత్సహ కమిటీ సర్పంచ్ వెంగడ రమేష్ సూపర్ ఎంపిటిసి బి.దామోదరం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బుధవారం గ్రామ రచ్చ బండ పై గంగమ్మ తల్లి పండగ సందర్భంగా కమిటీ సభ్యులు అనుసరించవలసిన విధివిధానాలను కమిటీ అధ్యక్ష కార్యదర్శుల మరికార్యవర్గ సభ్యులు గ్రామ పెద్దలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘంలో కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎన్నికైన మొదటిసారిగా తమ సుజన కోట గ్రామానికి వచ్చిన సమరెడ్డి బాలగంగాధర్ తిలక్ ను సుజనకోట గ్రామంలో గ్రామస్తులు దుస్సాల వాళ్ళు కప్పి ఘనంగా సన్మానించారు. ప్రతి ఏడాది జరిగే విధంగా ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా కనీవిని ఎరుగని రీతిలో గంగమ్మ తల్లి జాతర మహోత్సవాలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్, సమరెడ్డి శంకర్రావు, ప్రధాన కార్యదర్శి వెంగడ నీలకంఠం, వైస్ ప్రెసిడెంట్, వి నాని బాబు, కోశాధికారి జి మదన్ మోహన్ కుమార్ టిడిపి మండల అధ్యక్షులు, బలరాం, పూజారిలు రామ్మూర్తి త్రినాథ్ రావు పిసా కమిటీ ఉపాధ్యక్ష కార్యదర్శులు కె.దామోదరం కె.సింహాచలం గ్రామ నాయుడు మురళి వార్డ్ మెంబర్ రుక్మందర్ గ్రామస్తులు వి సదానందం, కే రామారావు ఎస్ ధర్మారావు, ఎం నాగేశ్వరరావు శుభకర్రావు పి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రఘువర్మ గెలుపునకు ప్రధానోపాధ్యాయుల సంఘం మద్దతు

ఎపిటిఎఫ్ హర్షం

విశాలాంధ్ర-బెలగాం : ఫిబ్రవరి 27వ తేదీన జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటిఎఫ్) బలపరిచిన ప్రస్తుత శాసనమండలి సభ్యులు పాకలపాటి రఘువర్మకు ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘం తమ సంపూర్ణ మద్దతు ప్రకటించినందుకు తమ హర్షాన్ని తెలియజేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.మహేష్, నల్ల బాలకృష్ణ తెలిపారు. గతంలో రఘువర్మ గెలుపుకు విశేష కృషిచేసిన ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘం నేడు విశాఖపట్నంలో జరిగిన ఒక సమావేశంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పాకలపాటి రఘువర్మ మరియు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మంజుల సమక్షంలో ఈ నిర్ణయాన్ని ప్రకటించడం రఘువర్మ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేసిన వైనాన్ని రుజువు చేస్తుందని ఈ సందర్భంగా వీరు తెలియజేశారు.

చినమేరంగి హాస్పిటల్‌కు ఎక్సరే ప్లాంట్ మంజూరు చేయరూ..?

- ఓపి రసీదులు రాయడానికి పరిమితమైన టెక్నీషియన్
- ఎక్సరే గది ఉన్న ప్లాంట్ మంజూరు చేయని ఎపివివిపి

ఎమ్మెల్యేలకు విన్నవించినా స్పందన కరువు... రోగులకు తీవ్ర ఇబ్బందులు

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలో గల చినమేరంగి సామాజిక ఆరోగ్య కేంద్రంలో చాలా ఘోరమైన పరిస్థితి నెలకొంది. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ (ఎపివివిపి) అధికారుల పుణ్యమా అని ఎక్సరే ప్లాంట్ లేకుండానే టెక్నీషియన్‌ను నియమించి చేతులు దులిపేసుకున్న వైనమిది. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు. ఇక్కడ పరిస్థితిని గత వైసిపి ప్రభుత్వం హయాంలో అప్పుడు ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పాముల పుష్ప శ్రీవాణిని, ప్రస్తుత కూటమి ప్రభుత్వ విప్, నియోజకవర్గ శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరిని వైద్యాధికారులు విన్నవించినా వారి వినతి చిత్తు కాగితం వలే వదిలేసారే తప్ప స్పందన కరువైనట్లు రోగులు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. ఇకనైనా స్పందించండని ఈప్రాంత ప్రజలు ప్రభుత్వాన్ని, ఎపి వైద్య విధాన పరిషత్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. కాగా ఈ సామాజిక ఆరోగ్య కేంద్రం 2012వ సంవత్సరంలో ఏర్పాటు చేశారు. అప్పటినుండి ఇక్కడ ఎక్సరే ప్లాంట్ కోసం గది కేటాయించారు కూడా. కానీ టెక్నీషియన్‌ను నియమించడం గాని ఎక్స్ రే ప్లాంట్ పరికరాలు మంజూరు చేయడం కానీ లేదు. అయితే 2023 మార్చిలో ఎస్. రవికుమార్ అనే వ్యక్తి టెక్నీషియన్‌గా నియమించారు కానీ ఎక్సరే ప్లాంటు మంజూరు చేయకపోవడం వల్ల ఆయన ఆసుపత్రికి వచ్చిన ఇన్ పేషెంట్లు అవుట్ పేషెంట్లు ఓపి రసీదులు రాయడం వరకే పరిమితమై కాలం గడిచిపోతుంది. కాగా వాస్తవానికి ఈసిహెచ్‌కి రోగుల తాకిడి ఎక్కువగా ఉంటుంది, నెలకు కనీసం ఐదు నుండి 10 యాక్సిడెంట్ కేసులు చికిత్స కోసం వస్తూ ఉంటారు. వారికి అవసర మైన చికిత్స లో భాగంగా గాయపడిన శరీర భాగాలకు ఎక్సరే తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తుంటే అవసరమైతే కురుపాం సిహెచ్సికి గాని పార్వతీపురం మన్యం జిల్లా కేంద్ర ఆసుపత్రికి గానీ పరిగెత్తాల్సిన దుస్థితి ఉంది. అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అనే సామెతలా ఉంది ఇక్కడ ఎక్స్రే ప్లాంట్ తీరు. టెక్నీషియన్ ఉన్నాడు, అవసరమైన గది వున్నా ప్లాంట్ మంజూరు చేయకపోవడం వల్ల ఎందుకు పనికిరాకుండా పోతున్నారు. దీనిపై వైద్యాధికారులు చర్యలు తీసుకొని ఎక్స్ రే ప్లాంట్ మంజూరు చేయాలని ఈ ప్రాంత 115 గ్రామాల ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

పామాయిల్ సాగు, ప్రకృతి పంటల సాగుపై అవగాహన

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని తామరకండి గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో పామ్‌ఆయిల్, జీడి మామిడి పంటలసాగు, ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హార్టికల్చర్ ఆఫీసరు మాట్లాడుతూ పామ్ ఆయిల్ పంట గురించి మెలుకువలు తెలియచేశారు.ఈక్రమంలో పామ్ ఆయిల్ పంటకు వచ్చే తెగుళ్ళు, మరియు ప్రధానంగా వచ్చే తెగుళ్లు, నివారణకోసం వాడాల్సిన పురుగుమందులను వివరించారు. మండల వ్యవసాయ అధికారి అవినాష్ మాట్లాడుతూ లెమన్ గ్రాస్ పంట గురించి తెలియచేశారు. ఒకసారి వేసుకుంటే ప్రతి 3 నెలలకి ఒకసారి దిగుబడి వస్తుందని తెలిపారు ఆదే విధంగా మట్టి నమూనా తీసుకోవాలని తెలియచేశారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మాట్లాడుతూ వరిలో వచ్చే కత్తెర పురుగుకి నివారణ గూర్చి వివరించారు.జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు కె శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు వేసవి దుక్కులు చేసుకోవాలని తెలిపారు, ఆదేవిధంగా ప్రతి వంద కేజీల పశువుల ఎరువు కు ట్రైకోడేర్మ 4 కేజీల వేసుకొని బాగా కలుపుకొని ఎకరాకు చల్లుకుంటే నత్రజని నిల్వలు పెరిగి దిగుబడి పెరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు కె.శ్రీనివాసరావు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త, హార్టికల్చర్ ఆఫీసర్ ప్రత్యూష భాను, మండల వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్, వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలకు శుద్ధజలం అందిస్తున్నాము : ఐటిడిఏ పీఓ శ్రీవాస్తవ

విశాలాంధ్ర-పార్వతీపురం : వసతి గృహంలో ఉండే గర్భిణీ స్త్రీలకు మినరల్ వాటర్ (శుద్ధ జలం) అందిస్తున్నామని పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు. సాలూరులోని యువజన శిక్షణా కేంద్రం గర్భిణీ వసతి గృహములో శుద్ధజల ప్లాంట్ 2018-19 సం.లో ఐటిడిఏ నిధులతో ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. 2024 సం. వరకు ఆహారం, మంచి నీరు సప్లై చేసే ఏజన్సీ వసతి గృహానికి సంబందించిన మెయింటెనెన్స్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏజన్సీ యొక్క కాలపరిమితి పూర్తి అవడం వల్ల ప్రస్తుతం వసతి గృహం మెయింటెనెన్స్ కొరకు ఆర్.ఓ. ప్లాంట్ కంపెనీకి తదుపరి వార్షిక నిర్వహణ (యేన్యువల్ మెయింటెనెన్స్) కు ఇవ్వవలసి ఉందన్నారు. ప్రస్తుతం శుద్ధజల ప్లాంట్ పని చేయడం లేదని అందువల్ల వసతి గృహంలో ఉన్న గర్భిణి స్త్రీలకు భోజనం సరఫరాచేయి ఏజన్సీ ద్వారా ప్రతీ రోజూ బయట నుండి మినరల్ వాటర్ కేన్లు ద్వారా సరఫరా చేయడం జరుగుతోందని తెలిపారు. ఆ నీటిని కాచి గర్భిణి స్త్రీలకు ప్రతీరోజు ఇస్తున్నామని అన్నారు. త్వరలోనే శుద్ధజల ప్లాంట్ ను మరమ్మతు చేయించాలని అధికారులకు ఆదేశించామని ఆ ప్రకటనలో తెలిపారు.

సెకండ్ క్లాస్ ప్రత్యేక జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పోస్టులు కొరకు దరఖాస్తులు ఆహ్వానం

విజయనగరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కళ్యాణ్ చక్రవర్తి

విశాలాంధ్ర-బెలగాం : విజయనగరం 2వ తరగతి ప్రత్యేక జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పోస్టులు కొరకు దరఖాస్తులను కోరుతున్నట్లు విజయనగరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హత, ఆసక్తి ఉన్న వారు పూరించిన మూడు ప్రతుల దరఖాస్తులను ఫిబ్రవరి 15వ తేదీ సాయంత్రం 5.00 గంటల్లోగా తమ కార్యాలయానికి సమర్పించాలని, ఆ తదుపరి వచ్చిన దరఖాస్తులు, అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులను పరిగణలోకి తీసుకోవడం జరగదని పేర్కొన్నారు. ఈ నోటిఫికేషన్‌ను ఎటువంటి కారణాలు చూపకుండా ఎప్పుడైనా రద్దు చేసే హక్కు ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర జ్యుడీషియల్ సర్వీస్‌లో ఏదైనా పదవిని నిర్వహించి పదవీ విరమణ లేదా రాజీనామా చేసిన వారు, అలాగే రాష్ట్రంలో సూపరింటెండెంట్ (ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ మినిస్టీరియల్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ కేటగిరీ-%×××%, 2019) స్థాయికి తగ్గకుండా ఆం.ప్ర జ్యుడీషియల్ మినిస్టీరియల్ సబార్డినేట్ సర్వీస్‌లో పోస్ట్ కలిగి, లా డిగ్రీ కలిగి ఉన్నవారు ఈ పోస్టుకు అర్హులని అన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సేవలో సెక్షన్ ఆఫీసర్, అంతకంటే ఎక్కువ పదవిని కలిగి ఉండి, లా డిగ్రీ కలిగిన వారు, కనీసం ఐదేళ్ల పాటు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసి, ప్రస్తుతం బార్ కౌన్సిల్ జాబితాలో లేని వారు కూడా అర్హులని పేర్కొన్నారు. భారతీయ శిక్షాస్మృతి, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లేదా భారతీయ న్యాయ సంహిత 2023 మరియు భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023తో కూడిన క్రిమినల్ జ్యుడీషియల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన ఏదైనా రిటైర్డ్ గెజిటెడ్ అధికారి, మూడు కంటే తక్కువ కాకుండా తన పదవీ కాలంలో మెజిస్ట్రియల్ అధికారాలను కలిగి వున్నవారుదరఖాస్తు చేసుకోవచ్చని ఆయన ఆ ప్రకటనలో వివరించారు. రిటైర్డ్ జ్యుడీషియల్ అధికారికి తగిన ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. నాన్-ప్రాక్టీస్ న్యాయవాది, బార్‌లో ఐదేళ్ల కంటే తక్కువ కాకుండా 45 ఏళ్లకు పైబడి, 65 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న రిటైర్డ్ వ్యక్తులు, 65 ఏళ్ల వయస్సు పూర్తి చేయడానికి కనీసం ఒకటిన్నర సంవత్సరాలు ఉన్నవారు నోటిఫికేషన్ తేదీకి మాత్రమే అర్హత ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పోస్టుకు ఎంపికైన సెకండ్ క్లాస్ ప్రత్యేక జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌లు వారంలో ఐదు రోజులు అనగా సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 07:30 నుంచి 10:30 గం.ల వరకు కోర్టు పనిని నిర్వహించాలని అన్నారు. వీరికి గౌరవ వేతనం కింద ప్రస్తుతం నెలకు ఏ రూ.45,000/-లు, రవాణా కోసం రూ.5,000/-లు చెల్లించబడుతుందని ప్రభుత్వం ద్వారా ఎప్పటికప్పుడు పెంపుదలకు లోబడి పెరుగుదల ఉంటుందని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

ఎమ్మెల్యే విజయ్ చంద్రకు స్వాగతం చెప్పేందుకు ఏర్పాట్లు

విశాలాంధ్ర పార్వతీపురం/ సీతానగరం/ బలిజిపేట: పార్వతిపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర విదేశీ పర్యటన పూర్తి చేసుకుని నేడు నియోజక వర్గానికి విచ్చేయుచున్న సందర్భముగా పార్వతీపురం, పార్వతీపురం పట్టణం, సీతానగరం, బలిజిపేటమండల టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. సీతానగరంమండలంలో హనుమాన్ జంక్షన్ వద్ద ఎమ్మెల్యేకు స్వాగతం పలకనున్నట్లు టిడిపి నాయకులు పెంట సత్యంనాయుడు,రౌతు వేణుగోపాల్ నాయుడు, బోను చంద్రమౌళి, గౌరజాన చంద్రమౌళిలు, గొట్టాపు వెంకటనాయుడు బార్నాల సీతారాం, రవికుమార్, మజ్జి వెంకటేష్ తదితరులు తెలిపారు. సీతానగరం పార్వతీపురం మండలాల్లో ఆయనకు స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేశారు.

ముమ్మరంగా పశువైద్య ఆరోగ్య శిబిరాలు

విశాలాంధ్ర-కొయ్యూరు : మండలంలోని రెండు వేర్వేరు వేరు పంచాయతీల్లోని నాలుగు గ్రామాలలో బుధవారం పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసారు. ఎం.మాకవరం, వనసలపాడు గ్రామాలలో కొయ్యూరు పశువైద్యాధికారి డా. కె.రాజేష్ కుమార్ ఆధ్వర్యంలోనూ, మరియు కొండ గోకిరి, కినపర్తి గ్రామాలలో డౌనూరు పశువైద్యాధికారి డాక్టర్ ఆర్జే దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మొత్తం 76 అనారోగ్య పశువులకు వైద్యం అందించారు. 130 పెద్ద పశువులకు, 64 పెయ్యలకు, 189 గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ, గొర్రెలకు కోళ్లకు రోగ నిరోధక టీకాలు వేశారు . డాక్టర్ కె.రాజేష్ కుమార్ మాట్లాడుతూ- కోళ్లు, జీవాలలో ముందస్తుగా టీకాలు వేయించుకోవాలని లేదంటే మందలో ఒకటి జబ్బు పడినా, మంద మొత్తం వ్యాపించి రైతుకు భారీగా ఆర్థిక నష్టం కలిగిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డి.శ్రీనివాస్, సిబ్బంది గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు మానవ హక్కులు-నైతిక విలువలు, పర్యావరణ విద్యపై పరీక్షలు

విశాలాంధ్ర-పార్వతీపురం : ఇంటర్మీడియట్ బోర్డ్ ఆదేశాల మేరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదివేవిద్యార్థులకు ఫిబ్రవరి 1న మానవహక్కులు- నైతిక విలువలుపైన, ఫిబ్రవరి 3న పర్యావరణ విద్యపై పరీక్ష నిర్వహించడానికి అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ వృత్తి విద్యాశాఖ అధికారి డి మంజులావీన తెలిపారు. బుధవారం ఆమె విశాలాంధ్రతో మాట్లాడుతూ ఈ పరీక్షలను తప్పనిసరిగా ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థులు రాయాలని తెలిపారు. పరీక్షకు గంట ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ కు లాగిన్ ద్వారా ఓటిపి వచ్చిన తర్వాత పరీక్షా పత్రం ఇంటర్మీడియట్ బోర్డ్ పంపించడం జరుగుతుందన్నారు. రెండురోజులు కూడా ఉదయం 10:00 నుండి 1:00 వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 80 ప్రభుత్వ, ప్రైవేట్, వివిధ యాజమాన్యాల పరిధిలో ఉంటున్న ఇంటర్ కళాశాలలో మొదటిసంవత్సరం చదువుతున్న విద్యార్థులు అందరూ ఈపరీక్షలను తప్పనిసరిగా రాయాలని తెలిపారు. పరీక్షపత్రాలను మూల్యాంకణం చేసిన తర్వాత వెంటనే ఆన్లైన్లో ఫలితాలు ఇంటర్మీడియట్ బోర్డుకు పంపించాలని తెలిపారు. ఇదిలాఉండగా జిల్లాలోని ఫిబ్రవరి 5 నుండి ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, మూడుదశలలో ఈపరీక్షలు నిర్వహణ ప్రక్రియ ఉంటుందన్నారు. సాధారణ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 10 నుండి 20వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 40 కళాశాలలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని. 37 పరీక్ష కేంద్రాల్లో పబ్లిక్ పరీక్షలు నిర్వహణకు ఇంటర్మీడియట్ బోర్డు చర్యలు తీసుకుందన్నారు. దీనికి సంబంధించి పరీక్షల కమిటీని కూడా జిల్లాస్థాయిలో నియమించడం జరిగిందని తెలిపారు. అన్ని పరీక్షలు సజావుగా సాగేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే కళాశాలల ప్రిన్సిపాల్ ను ఆదేశించినట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు, పబ్లిక్ పరీక్షలు నిర్వహణపై జిల్లా యంత్రాంగం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే దీనిపై జిల్లాస్థాయిలో జిల్లా రెవెన్యూ అధికారి కూడా ఇంటర్మీడియట్ బోర్డు అధికారులతో, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌తో, జిల్లా పరీక్షలు కమిటీ సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని రకాల పరీక్షలపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు.

జాబ్ మేళా ద్వారా వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకోండి

విద్యార్థినీ విద్యార్థులకు సూచించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు విజయభారతి

విశాలాంధ్ర-చింతపల్లి : జాబ్ మేళా ద్వారా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవా లని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తమ కళాశాల నుంచి లాంగ్ టర్మ్ ఇంటెన్సివ్ మరియు జాబ్ మేళా కు ఎంపికైన 161 మంది విద్యార్థిని విద్యార్థులను బుధవారం స్థానిక అధ్యాపకుల బృందంతో చెన్నై పంపించడం జరిగిందని అన్నారు. ఈ విధంగా బయలుదేరి వెళుతున్న విద్యార్థిని, విద్యార్థులంతా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను అందుపుచ్చుకోవాలని విద్యార్థులకు ఆమె సూచించారు. విద్యార్థులతో పాటు తానూ, అధ్యాపకులు కే లీలా పావని, ఎం నాగేంద్రబాబు, ఈశ్వరరావు, పూర్ణ రావు, నాగేశ్వరరావు, రమణ, మయూరి, లైబ్రరీయన్ తాంగుల జగత్ రాయి లు చెన్నై బయలుదేరి వెళుతున్నట్లు ఆమె వివరించారు.

గత మూడు రోజులుగా పశు ఆరోగ్య శిబిరాలు

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం దారకొండ దుప్పులవాడ పంచాయతీ గ్రామాలలో డాక్టర్ యు రాజశేఖర్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాలు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్నారు. బుధవారం కుమ్మరపల్లి గ్రామంలో నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరంలో అనారోగ్యంతో ఉన్న 25 పశువులకు వైద్య సేవలు అందించారు. అలాగే 200 ఆవులు మరియు ఎద్దులకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చామని 180 మేకలు మరియు గొర్రెలకు నట్టల నివారణ మందులు పట్టామని పశుపుష్టి అరుగుదల కొరకు రైతులకు మినరల్ మిక్సర్ లైవ్ శక్తి టానిక్‌లలను అందజేశామని వైద్య సహాయకురాలు ఎం. అన్నపూర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్ఏడబ్ల్యు పి.కళష్టారావు ఎల్.తోమరాజు జె.అనుష్క, పి.సంధ్యారాణి పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో పాఠశాలలు ఎత్తివేసేందుకు యత్నిస్తున్న కూటమి ప్రభుత్వం

గిరిజన సంక్షేమ సంఘం

విశాలాంధ్ర-బెలగాం : గిరిజన గ్రామాల్లో పాఠశాలలు ఎత్తివేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధపడిందని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర అధ్యక, ప్రధాన కార్యదర్శులు తాడంగి సాయిబాబు, పాలక రంజిత్ కుమార్ అన్నారు. ఈమేరకు వారు మాట్లాడుతూ పార్వతీపురం మండలం గోచెక్క పంచాయతీ లిడికి వలస, వెలగ వలస పంచాయతీ, వెలగవలస, మరికి పంచాయతీ కొత్తవూరు ప్రాథమిక పాఠశాలు ఎత్తి వేయటానికి కూటమి ప్రభుత్వంలో ఏర్పాటు జరుగుతుందని ఆరోపించారు. ఇలా జిల్లాలో గిరిజన ప్రాంతాల్లో అనేకం ఉన్నాయని, ఇదే జరిగితే గిరిజన విద్యార్థులు ప్రాథమిక విద్య దశలోనే గిరిజన విద్యార్థులు డ్రాప్ అవుట్లుగా మారుతారన్నారు.

1/70చట్టం జోలికి రావద్దు : ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో భూమిపై సర్వ హక్కులు స్థానిక గిరిజనుకే చెందుతుందని నిర్దేశించే 1/70 చట్టం జోలికి ఎవరూ రావద్దని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర అధ్యక, ప్రధాన కార్యదర్శులు తాడంగి సాయిబాబు, పాలక రంజిత్ కుమార్ అన్నారు. ఇప్పటికీ విద్య, ఉద్యోగ అవకాశాలు అంతంత మాత్రంగానే ఉన్న గిరిజనులకు భూమిపై, అడవిపై ఆధారపడి బ్రతుకుతున్న గిరిజనులకు ఆ అవకాశాలు కూడా లేకుండా చేయాలని ఎవరు ప్రయత్నం చేసిన తీవ్రమైన ప్రతిఘటన తప్పదని స్పష్టం చేసారు. స్పీకర్ అయ్యన పాత్రుని వ్యాఖ్యలు వ్యక్తి గతమా, ప్రభుత్వం ఆలోచన స్పష్టం చేయాలన్నారు.

జీడీ ప్రాసెసింగ్ యూనిట్లకు స్థలం పరిశీలించిన పీఓ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పార్వతీపురం పట్టణంలో జీడీపప్పు ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు స్థలాన్ని ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ బుధవారం పరిశీలించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆర్టికల్ 275 (1) కింద కేంద్ర ప్రభుత్వ నిధులతో రెండు జీడీపప్పు ప్రాసెసింగ్ యూనిట్లు పార్వతీపురం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థకు మంజూరు కాబడిన సంగతి విదితమే. అందులో భాగంగా పార్వతీపురం వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాముల్లో జీడిపప్పు ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు గల అనుకూల పరిస్థితులను పీఓ పరిశీలించారు. ఈపర్యటనలో ఐటీడిఏ ఏపీఓ ఎ.మురళీధర్, డీఆర్డిఏ పథక సంచాలకులు వై.సత్యంనాయుడు, జీసీసీ డీఎం, ఏడీ మార్కెటింగ్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం ఫ్లైఓవర్ పై బుధవారం ద్విచక్ర వాహనం అదుపుతప్పి బ్రిడ్జి ఫుట్ పాత్ డివైడర్ ను ఢీకొన్న సంఘటనలో యువకుడు మృతి చెందాడు. పార్వతీపురం పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు పార్వతీపురం బెలగాం ఎస్.ఎన్.పి కాలనీకి చెందిన రావుపల్లి సంతోష్ కుమార్ (36) బుధవారం మధ్యాహ్నం తన స్నేహితుని ద్విచక్ర వాహనంపై వస్తుండగా అదుపు తప్పి ఫ్లైఓవర్ బ్రిడ్జి ఫుట్ పాత్ డివైడర్ను ఢీ కొట్టాడు. ఈసంఘటనలో సంతోష్ అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. పట్టణ పోలీసు స్టేషన్ ఎఎస్ఐ వివరాలు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి వివాహం కాలేదు. తల్లి, సోదరుడు వున్నారు.

పేకాట శిబిరంపై ఎస్ఐ మెరుపు దాడి

విశాలాంధ్ర-వీరఘట్టం : వీరఘట్టం మండలం కొంచ గ్రామం సమీపంలో పేకాట శిబిరంపై ఎస్సై జి కళాధర్ మెరుపు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను మరియు నగదు 32,150 మరియు నాలుగు ద్విచక్ర వాహనాలను పట్టుకున్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సీతంపేట మండల అభివృద్ధి సమావేశం

విశాలాంధ్ర-సీతంపేట : మండల పరిషత్ అభివృద్ధి సమావేశం గురువారం వై టి సి కేంద్రంలో ఎంపీపీ బిడ్డిక. అది నారాయణ అధ్యక్షుతన నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో గీతాంజలి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసి పాల్గొంటారని ఈ మండల సమావేశానికి హాజరుకానున్న మండల స్థాయి అధికారులంతా పూర్తి వివరాలుతో హాజరు అవ్వాలని తెలిపారు.

పీసా ఎన్నికలు ఏడోసారి వాయిదా

విశాలాంధ్ర-వై.రామవరం : వై.రామవరం లో పీసా చట్టం ఎన్నికలు ఏడోసారి వాయిదా పడ్డాయి.బుధవారం సచివాలయం లో జరిగిన పీసా ఎన్నికలు కు కోరం లేక మరోసారి వాయిదా పడ్డాయని,205 మంది కోరం ఉండాలని 174 మంది మాత్రమే వచ్చారని ఎన్నికల అధికారి బాపన్న దొర తెలిపారు. చేతులు ఎత్తి ఎన్నుకునే విధానం తాము గ్రామం లోని వ్యక్తులతో వివాదాలు ఎదుర్కోవలసి వస్తుందని ,రహస్య ఓటింగ్ నిర్వహించాలని కొందరు ఎన్నికల అధికారి కి విన్నవించారు.సభలో ఈవో పీఆర్ డీ శివకుమార్, పంచాయితీ కార్యదర్శి లోవరాజు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్ముని మరణం చిరస్మరణీయం

నేడే మహాత్ముని వర్ధంతి

జాతి పిత వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కథనం



విశాలాంధ్ర-చింతపల్లి : జాతిపిత మహాత్మా గాంధీ మరణం చిరస్మరణీయం. గుజరాత్ లోని పోర్బందర్ లో 1869 అక్టోబర్ 2న జన్మించిన మహాత్మా గాంధీ అలియాస్ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ, స్వాతంత్ర సమరయోధులలో భారతీయులందరిచే ఆదరింపబడిన గొప్ప వ్యక్తి ఆయనను అందరూ జాతిపితగా గౌరవిస్తారు. సత్యం, అహింసలు ఆయన నమ్మె సిద్ధాంతాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహం ఆయస ఆయుధాలు. కేవలం వీటితోనే రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారు. ఆంగ్లేయుల పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్రం సాధించిన నాయకులలో ముఖ్యుడయ్యారు. అలాంటి మహాత్ముని గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన అవసరం ఉంది. మహాత్ముడు ఎటువంటి పోరాటాలు చేశాడో, అహింసనే ఆయుధంగా ఎలా ఎంచుకున్నాడు. చివరకు ఏ విధంగా మృత్యువాత పడ్డారు అనేదానిపై ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

20వ శతాబ్దంలో మానవాళిని గాంధీజీ లా ప్రభావితం చేసిన నాయకుడు మరొకరు లేరంటే అతిశయోక్తి కాదు అహింసే ఆయుధంగా రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడు గాంధీజీ. సత్యాగ్రహము అహింస పాటించడానికి ఎంత ధైర్యం కావాలో బోధించిన మహనీయుడు గాంధీ. ఆంగ్లేయుల పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్రం సాధించిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ.

మహాత్మా గాంధీ మాతృభాష గుజరాతి. రాజ్కోట్ లోని ఆల్ఫ్రెడ్ హైస్కూల్లో పాఠశాల విద్యను పూర్తి చేశాడు. గాంధీజీ పుట్టినరోజు అయిన అక్టోబర్ 2 ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ అహింసా దినోత్సవం గా జరుపుకుంటారు. తల్లిదండ్రులకు ఆయస చివరి సంతానం. ఆయనకు ఇద్దరు సోదరులు ఒక సోదరి ఉన్నారు. గాంధీజీ పండ్లు, గింజలు, నట్స్ మాత్రమే తినేవారు. ఆరోగ్య సమస్యలు రావడంతో శాఖాహారం మాత్రమే తీసుకోవడం ప్రారంభించారు. ఆహారం తీసుకోవడంలో దశాబ్ద కాలం పాటు ప్రయోగాలు చేశారు. పాల ఉత్పత్తులను మానేయాలని గాంధీజీ భావించారు. ఆరోగ్యం క్షీణించడంతో ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని మేక పాలు త్రాగడం ప్రారంభించారు. కొన్ని సందర్భాల్లో ఆయన వెంట మేకను తీసుకువెళ్లిన సందర్భాలు లేకపోలేదు. గాంధీజీ భారత్ తిరిగి వచ్చాక తొలిసారిగా చంపారం సత్యాగ్రహంలో పాల్గొన్నారు. నీలి మందు రైతుల తరఫున ఆయన పోరాటం చేశారు. అక్కడి రైతులు ఆయనను మహాత్మా అని సంబోధించారు. స్వాతంత్ర పోరాటానికి ముందే మహిళల హక్కుల కోసం గాంధీజీ పోరాడారు. అంటరానితనం నిర్మూలన కోసం, మతాలకతీతంగా అన్ని వర్గాల వారిని సమానంగా చూడాలని ఆయన పిలుపునిచ్చారు. గాంధీజీ నిరాహార దీక్ష చేస్తుండగా ఆయన ఫోటోలు తీసేందుకు బ్రిటీష్ ప్రభుత్వం అనుమతించేది కాదు. ఆయన ఫోటోలు బయటకు వెళితే స్వాతంత్ర ఉద్యమం ఎక్కడ తీవ్రతరం అవుతుందోనని బ్రిటిష్ పాలకులు భయపడేవారు. గాంధీజీ తన13వ ఏట వివాహం చేసుకున్నారు. ఆయన భార్య కస్తూర్బా గాంధీ ఆయన కంటే ఏడాది పెద్దవారు. వీరి దాంపత్య జీవితం 60 ఏళ్ల పాటు కొనసాగింది. ఉద్యమంలో ఆయన కారాగారంలో ఉండగానే కస్తూర్బా గాంధీ కన్నుమూశారు. కారాగారంలో ఉండగానే గాంధీజీ మలేరియా బారిన పడడంతో ఆయన చనిపోతారనే భయంతో బ్రిటీషర్లు ఆయనను జైలు నుంచి విడిచిపెట్టారు.

గాంధీజీ ఇంగ్లాండ్‌లో న్యాయ విద్యను అభ్యసించారు. 1948 జనవరి 30న గాంధీజీ హత్యకు గురయ్యారు. ఆయనపై గాడ్సే మూడుసార్లు కాల్పులు జరిపారు. మహాత్ముని మరణ విషయం తెలుసుకున్న లక్షలాదిమంది ప్రజలు ఆయనకు తుది వీడ్కోలు పలికేందుకు 20 లక్షల మందికి పైగా తరలిరావడంతో ఎనిమిది కిలోమీటర్ల మేర ప్రజలు బారులు తీరాల్సి వచ్చింది.

గాంధీజీ చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయనడంలో ఏమాత్రం సందేహం లేదు. 1948 జనవరి 30న ఆయన వర్ధంతి ని పురస్కరించుకుని కుష్టు వ్యాధితో బాధపడుతున్న వారికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ప్రతి ఏట జనవరి 30వ తేదీని ప్రపంచ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవంగా జరుపుకొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం కుష్టు వ్యాధి (లెప్రసీ) సర్వే కార్యక్రమం జరుగుతుంది. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఈ వ్యాధిపై జనవరి 20 నుంచి లెప్రసీ కేస్ డిటెక్షన్ డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్ సి డి సి) ఇంటింటి సర్వేతో పాటు స్పర్శ లేని మచ్చలపై అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి. మచ్చలపై ఇటువంటి అనుమానాలు ఉన్న సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులను సంప్రదించాలని సంప్రదించాలని, ఈ కార్యక్రమం ఫిబ్రవరి రెండు వరకు నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు.

జనసేన పార్టీ శాశ్వత ఎన్నికల గుర్తుగా గాజు గ్లాస్

11 సంవత్సరాల కష్టానికి దక్కిన గౌరవం

మండల అధ్యక్షుడు మండంగి విశ్వనాథం

విశాలాంధ్ర-సీతంపేట : జనసేన పార్టీకు గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు లేఖ పంపించడం పట్ల జనసేన మండల నాయకులతోపాటు, పార్టీ మండల అధ్యక్షులు మండంగి విశ్వనాథం ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 సంవత్సరాల కష్టానికి తగిన గౌరవం దక్కిందన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీచేసిన స్థానాల్లో శత శాతం విజయం సాధించిందని, దీంతో పొందిన గుర్తింపు రాజకీయ పార్టీగా అవతరించిందన్నారు. దశాబ్ద కాల జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పోరాటానికి గడిచిన ఎన్నికల్లో సాధించిన విజయానికి గౌరవం దక్కిందన్నారు. ఇకనుండి మరింతగా గాజు గుర్తులు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మరింతగా కృషి చేస్తామన్నారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆదేశాలతో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తామన్నారు.

కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు శిక్షణ

విశాలాంధ్ర-ముంచింగిపుట్టు : అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలోగల ఆదివాసీ విద్యా ఫౌండేషన్ మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సుమారు నెల రోజుల పాటు నిరుద్యోగ యువతి యువకులకు జీడీ కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు నాణ్యమైన ఫేకల్టీతో శిక్షణ తరగతులు ఇప్పించి తదుపరి ఈరోజు ఉచితంగా పూర్తి స్టడీ మెటీరియల్ అభ్యర్థులకు అందించడం జరిగింది. అనంతరం ఆదివాసి విద్యా ఫౌండేషన్ ప్రతినిధులు ముక్కి రామకృష్ణ బజ్జంగి బాబురావు, వెంగడ రవి, మరియు స్థానిక ఎస్సై జె. రామకృష్ణ గార్లు ఆదివాసి నిరుద్యోగ యువతీ యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ నిరుద్యోగులు అందరూ ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో రాబోవు పోటీ పరీక్షల్లో సంసిద్ధం కావాలని ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు రావాలని వారు ఆకాంక్షించారు. అలాగే రాబోవు రైల్వే ఉద్యోగ పోటీ పరీక్షకు సైతం శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ఆదివాసి విద్య ఫౌండేషన్ సంసిద్ధంగా ఉందని దీనిని ప్రతి నిరుద్యోగ యువత యువకులను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది మరియు పర్యవేక్షకులు బోగడయత్తు రామారావు తదితరులు పాల్గొనన్నారు.

పశువైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి : సర్పంచ్ సునీత

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : ప్రభుత్వం చేపడుతున్న ఉచిత పశు వైద్య శిబిరాలను గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని గసభ సర్పంచ్ పాంగి.సునీత చెప్పారు. గసభ పంచాయితీ ముర్రిగూడ, లోగిలి గ్రామాల్లో బుధవారం పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ పశువైద్య శిబిరాలను గిరిజన రైతులు సద్వినియోగం చేసుకొని పశుసంపదను కాపాడుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గసభ పంచాయితీ మాజీ సర్పంచ్ సురేష్ కుమార్ వార్డు మెంబర్ సత్యనారాయణ గసభ, సోవ్వ వెటర్నరీ అసిస్టెంట్ సంజీవరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వనం గుడిలో పోలమాంబ అనుపోత్సవం

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో శబర గ్రామంలో వెలిసిన ఉత్తరాంధ్ర ఇలవేల్పు సంబర పోలమాంబని బుధవారం వనం గుడిలో అనుపోత్సవం ఘనంగా చేశారు. చదురు గుడ నుండి అమ్మవారిని సావిడి వీధికి మేళ తాళాల మధ్య తీసుకు వచ్చారు అక్కడ ఉయ్యాల కంబాల అనంతరం భామాకలపం పూర్తయిన వెంటనే అమ్మవారికి మొక్కులు చెల్లించి దారి చూపడంతో గోముఖీ నది దాటిన వెంటనే పరుగు పరుగున వనం గుర్తు చేరుకున్నారు అక్కడ బలులు సమర్పించిన అనంతరం అమ్మవారి ఘటాలను వనం గుడిలో ఉంచరు దీంతో జాతర మొదటి దశ పూర్తి కాబడి ఇకనుండి 9 వారాలు వనం గుడి వద్ద అమ్మవారిని భక్తులు దర్శించుకోనున్నారు.

108 వాహన సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర-బెలగాం : 108 వాహనంలో ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా సిబ్బందికి ఎప్పటికప్పుడు శిక్షణ తరగతులు ఇచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి తేవడం జరుగుతుంది. అందులో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రి ఆవరణలో బుధవారం 108లో ఈఎంటిగా పనిచేస్తున్న సిబ్బందికి అన్ జాబ్ ట్రైనర్ అలుబిల్లి శ్రీనివాసరావు శిక్షణ తరగతులను నిర్వహించారు. 108లో పనిచేస్తున్న 108 ఈఎంటి సిబ్బందికి ఈ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం అపస్మారక, గుండె ఆగిపోయే పరిస్థితుల్లో ఉన్నవారికి సిపిఆర్ చేసి ప్రాణాపాయం నుండి రక్షణ మరియు మానవ శరీర అంతర్ నిర్మాణాల విధి విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 108 జిల్లా మేనేజర్ మన్మధనాయుడు, ఓఈ గిరిబాబు, డివిజన్ నుండి 40 మంది ఈఎంటిలు పాల్గొన్నారు.